# పౌలు యొక్క చెరసాల పత్రికలు

## నాల్గవ పాఠము

## పౌలు మరియు ఫిలేమోనుకు వ్రాసిన పత్రిక

Manuscript

thirdmill

Biblical Education. For the World. For Free.

© 2021 థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్

సర్వహక్కులు ప్రచురణకర్తలవే. ఈ ప్రచురణలోని ఏ భాగమైనను ఏ రూపములోనైనను లేదా ఏ సాధనము ద్వారానైనను ప్రచురణకర్తలైన థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్, ఐఎన్సి, 316 లైవ్ ఓక్స్ బిఎల్విడి, కాసిల్ బెర్రీ, ఫ్లోరిడా 32707, నుండి వ్రాతపూర్వకమైన అనుమతి పొందకుండా పునఃసమీలలో క్లుప్తంగా ఉల్లేఖింపబడుట, వ్యాఖ్యానించుట, లేదా పాండిత్యము సంపాదించు ఉద్దేశం కొరకు మినహా పునఃర్ముద్రింపకూడదు.

మరొక విధంగా సుచింపబడితే తప్ప ఇందులోని లేఖన ఉల్లేఖనములన్నియు తెలుగు OV వెర్షన్ నుండి తీసికొనబడినవి. కాపిరైట్ © ది బైబిల్ సొసైటీ అఫ్ ఇండియా.

## థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్

1997లో స్థాపించబడిన థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ఒక లాభాపేక్షలేని ఇవాంజెలికల్ క్రైస్తవ పరిచర్యగా లోకమునకు ఉచితముగా బైబిలు సంబంధమైన విద్యను అందించుటకు ప్రతిష్ఠింపబడింది.

**బైబిలు విద్య. లోకము కొరకు. ఉచితముగా.**

ప్రపంచవ్యాప్తముగా పరిచర్య కొరకు తగిన తర్ఫీదులేని కొన్ని వందల వేల మంది క్రైస్తవ నాయకులకు ఉచిత క్రైస్తవ విద్యను అందించుట మా లక్ష్యమైయున్నది. ఆంగ్లము, అరబిక్, మాండరిన్, రష్యన్, మరియు స్పానిష్ భాషలలో సాటిలేని మల్టీమీడియా సెమినారిని సిద్ధపరచి, విశ్వవ్యాప్తముగా పంచిపెట్టుట ద్వారా మేము ఈ లక్ష్యమును చేధించుచున్నాము. మా పరిచర్య భాగస్వాముల ద్వారా మా పాఠ్యాంశములు ఒక డజను కంటే ఎక్కువ భాషలలో ప్రస్తుతము అనువదించబడుచున్నాయి. ఈ పాఠ్యాంశములలో చిత్రములతో కూడిన వీడియోలు, ముద్రించబడిన ఉపదేశములు, మరియు ఇంటర్నెట్ వనరులు ఉన్నాయి. పాఠశాలలు, సమూహములు, మరియు వ్యక్తులు ఆన్లైన్ లో మరియు అధ్యయనము చేయు సమాజములలో ఉపయోగించుటకు అనుగుణంగా ఇవి రూపొందించబడినవి.

అనేక సంవత్సరాలుగా, అవార్డులు సంపాదించిన అత్యుత్తమమైన విషయములు మరియు నాణ్యతగల మల్టీమీడియా పాఠములను ఉత్పత్తి చేయుటకు తగుమాత్రపు ఖర్చుతో కూడిన పద్ధతిని మేము అభివృద్ధి చేశాము. మా రచయితలు మరియు సంపాదకులు వేదాంతవిద్యలో తర్ఫీదు పొందిన విద్యావేత్తలు, మా అనువాదకులు వేదాంత ప్రావీణ్యతకలిగి తాము అనువదించు భాషలలో మాతృభాషా నైపుణ్యత కలిగియున్నవారు, మరియు మా పాఠములు లోకవ్యాప్తముగా అనేక సెమినారీలలో బోధించు వందలమంది గౌరవనీయులైన అధ్యాపకులు మరియు కాపరుల యొక్క మెళకువలను కలిగియున్నాయి. ఇంతేగాక, మా గ్రాఫిక్ డిజైనర్లు, ఉదాహరణలను ఇచ్చువారు, మరియు ప్రొడ్యుసర్లు అద్భుతమైన పరికరములను మరియు టెక్నిక్లను ఉపయోగించి ఉన్నతమైన ప్రమాణములతో పనిచేస్తారు.

మా డిస్ట్రిబ్యూషన్ లక్ష్యములను చేధించుటకు, సంఘములతో, సెమినారీలతో, బైబిల్ కళాశాలలతో, మిషనరీలతో, క్రైస్తవ బ్రాడ్కాస్టర్లతో, శాటిలైట్ టెలివిజన్ వారితో, మరియు ఇతర సంస్థలతో థర్డ్ మిలీనియం వ్యూహాత్మక భాగస్వామ్యములను కలిగియున్నది. ఈ భాగస్వామ్యములు ఇప్పటికే లెక్కలేనన్ని వీడియో పాఠములను స్థానిక నయాకులు, కాపరులు, మరియు సెమినరీ విద్యార్థులకు పంచుటకు కారణమైయ్యాయి. మా వెబ్సైటులు కూడా డిస్ట్రిబ్యూషన్ కు మాధ్యమాలుగా ఉండి, మా పాఠములతో పాటుగా సహాయకరముగా ఉండుటకు అదనపు వనరులను కూడా అందించుచున్నవి. ఉదాహరణకు, మీ సొంత అధ్యయన సమాజమును ఆరంభించుటను గూర్చిన వనరులు.

థర్డ్ మిలీనియం IRS 501(c)(3) కార్పోరేషన్ గా గుర్తింపుపొందినది. మేము సంఘములు, సంస్థలు, వ్యాపారములు, మరియు ప్రజలు వ్యక్తిగతంగా ఇచ్చు టాక్స్-మినహాయింపైన కానుకల మీద ఆధారపడి పనిచేస్తాము. మా పరిచర్యలను గూర్చి అదనపు సమాచారము కొరకు మరియు మీరు మాతో కలసి పరిచర్య చేయు మార్గములను తెలుసుకొనుటకు, ఈ వెబ్సైటును దర్శించండి http://thirdmill.org.

# విషయ సూచిక


ఉపోద్ఘాతము........................................................................................ 1
నేపథ్యము............................................................................................ 2
వ్యక్తులు.............................................................................................. 2
ఫిలేమోను ............................................................................................ 2
ఒనేసిము............................................................................................. 4
సాక్షులు .............................................................................................. 6
సమస్య ................................................................................................. 7
మధ్యవర్తిత్వము ................................................................................. 10
ఒనేసిము విన్నపము............................................................................ 10
పౌలు ఒప్పందము................................................................................ 12
ఆకృతి & విషయ సూచిక...................................................................... 15
అభివందనం (ఫిలేమోను 1-3)............................................................... 15
కృతజ్ఞత (ఫిలేమోను 4-7).................................................................... 16
విన్నపము (ఫిలేమోను 8-21) ............................................................... 18
న్యాయవాదిగా పౌలు (ఫిలేమోను 8-10) ................................................ 18
నివేదకునిగా ఒనేసిము (ఫిలేమోను 11-13)........................................... 19
యజమానునిగా ఫిలేమోను (ఫిలేమోను 14)............................................ 21
పాలకునిగా దేవుడు (ఫిలేమోను 15, 16)................................................ 23
రెండింతల విన్నపము (ఫిలేమోను 17-20) ............................................. 24
నమ్మకము (ఫిలేమోను 21).................................................................... 29
చివరి శుభవచనాలు (ఫిలేమోను 22-25)................................................ 30
ఆధునిక అనువర్తనము ........................................................................ 30
జవాబుదారితనం.................................................................................. 31
దయ ..................................................................................................... 35
కనికరము ............................................................................................ 35
విజ్ఞాపన .............................................................................................. 37
సమాధానపడుట.................................................................................... 38
ముగింపు .............................................................................................. 40





వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

# పౌలు యొక్క చెరసాల పత్రికలు

నాల్గవ పాఠము

పౌలు మరియు ఫిలేమోనుకు వ్రాసిన పత్రిక

## ఉపోద్ఘాతము

మనలో చాలామంది ఒక స్నేహితుడు మనకు రుణపడియున్నాడు అని భావించిన సందర్భాలను అనుభవించే ఉంటాము. మనము ఎవరికైనా ఏదైనా మేలు చేసియుండవచ్చు — ఒక బహుమతి ఇచ్చుట లేక ఒక ప్రత్యేకమైన రీతిలో సహాయం చేయుట — తరువాత మనకు ఒక సహాయం కావలసిన సమయం వచ్చియుండవచ్చు. కాబట్టి, మనము మన స్నేహితుని యొద్దకు వెళ్లి ఇలా అంటాము, "నీకు ఇది చెయ్యాలని లేదని నాకు తెలుసు, అయినను నేను నీ సహాయమును ఉపయోగించుకుంటాను. మరియు నీవు నాకు ఋణపడియున్నావు కదా." అనేక విధములుగా, అపొస్తలుడైన పౌలు ఈ విధమైన పరిస్థితినే ఎదుర్కొన్నాడు. అతడు తన స్నేహితుడైన ఫిలేమోను కొరకు ఎంతో చేశాడు మరియు ఇప్పుడు అతని నుండి ఒక సహాయమును కోరుచున్నాడు. కాబట్టి, పౌలు ఫిలేమోనుకు వ్రాస్తూ, పౌలు తన కొరకు ఎంత చేశాడో జ్ఞాపకము చేశాడు మరియు అతను చేసిన పనికి ప్రతిగా మరొక వ్యక్తికి కనికరమును చూపమని ఫిలేమోనును కోరాడు.

*పౌలు యొక్క చెరసాల పత్రికలు* అను మన పాఠ్యక్రమములో ఇది నాల్గవ పాఠము, మరియు దీనికి "పౌలు మరియు ఫిలేమోనుకు వ్రాసిన పత్రిక" అని పేరు పెట్టాము. కొలస్సీ సంఘ సభ్యుడిగా ఉన్న తన స్నేహితుడైన ఫిలేమోనుకు పౌలు వ్రాసిన పత్రికను మనము లోతుగా పరిశీలించబోతున్నాము. ఇటీవల క్రీస్తునందు విశ్వాసముంచిన ఫిలేమోను దాసుడైన ఒనేసిమును చేర్చుకొనుమని ఫిలేమోనును కోరుతూ, పౌలు ఫిలేమోనును ఎలా విన్నవించుకున్నాడో ఇందులో మనం చూస్తాము.

పౌలు మరియు ఫిలేమోనుకు వ్రాసిన పత్రిక మీద మన అధ్యయనము మూడు ప్రధాన భాగములుగా విభాగించబడుతుంది: మొదటిగా, పౌలు ఫిలేమోనుకు వ్రాసిన పత్రిక యొక్క నేపథ్యమును అన్వేషిద్దాము. రెండవదిగా, పౌలు ఫిలేమోనుకు వ్రాసిన పత్రిక యొక్క ఆకృతి మరియు విషయసూచికను చూద్దాము. మరియు మూడవదిగా, ఈ పత్రిక యొక్క ఆధునిక అనువర్తనమును పరిశీలన చేద్దాము. పౌలు ఫిలేమోనుకు వ్రాసిన పత్రిక యొక్క నేపథ్యమును మొదటిగా చూద్దాము.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

# నేపథ్యము

పౌలు ఫిలేమోనుకు వ్రాసిన పత్రికను అతడు వ్రాసిన ఇతర చెరసాల పత్రికలతో పోల్చితే, ఫిలేమోను పత్రిక రెండు విధాలుగా భిన్నముగా ఉంది. ఒక విధంగా, అతడు చెరసాలలో వ్రాసిన పత్రికలన్నిటిలో ఇది చిన్నదిగా ఉంది. దీనికి ప్రధాన కారణము ఈ పత్రిక కేవలం ఒకే విషయమును గూర్చి సూటిగా మాట్లాడుతుంది. మరొక వైపున, ఈ పత్రిక ప్రధానముగా ఒక సంఘమునకు లేక సంఘ సమూహములకు గాక ఒకే వ్యక్తికి, అనగా ఫిలేమోనుకు వ్రాయబడింది. ఈ కారణము చేత, ఇది లోతుగా వ్యక్తిగతమైనది. దీని అర్థం ఏమిటంటే ఫిలేమోను మరియు అందులో పాలుపొందిన ఇతర వ్యక్తులను మనము ఎంత పరిశీలిస్తే, పౌలు  చర్చించిన సంగతులను మనము అంతగా తెలుసుకుంటాము, ఈ పత్రికలోని పౌలు బోధను అర్థం చేసుకొనుటకు మనము మరింతగా సిద్ధపడతాము. మరియు నేటి మన జీవితాల్లో వాటిని అనువర్తించుకోడానికి మరి ఎక్కువగా సిద్ధపడతాము.

పౌలు ఫిలేమోనుకు వ్రాసిన పత్రికను మూడు విధములుగా విశదీకరిద్దాము: మొదటిగా, ఫిలేమోనుకు వ్రాసిన పత్రికలో పౌలు చర్చించిన విషయములో ప్రస్తావించబడిన వ్యక్తులను మనం గుర్తిద్దాము. రెండవదిగా, పౌలు ఈ పత్రికను వ్రాయుటకు కారణమైన సమస్యను మనం చూద్దాము. మరియు మూడవదిగా, ఆ సమస్యతో పౌలు ఎలా వ్యవహరించాడో మరియు దానిని ఎలా మధ్యవర్తిత్వము చేశాడో చూద్దాము. ఈ విషయములో ప్రస్తావించబడిన వ్యక్తులను గూర్చి మొదటిగా చూద్దాము.

## వ్యక్తులు

పౌలు ఫిలేమోనుకు వ్రాసిన పత్రికలో పలువురు వ్యక్తులు పస్తావించబడినారు, కాని ఫిలేమోనును పౌలు అడిగిన సహాయములో ప్రత్యక్షముగా లేక పరోక్షముగా భాగమైయున్న వ్యక్తుల మీద మనము దృష్టిపెడదాము. మొదటిగా, ఫిలేమోనును పరిచయం చేద్దాము. రెండవదిగా, ఫిలేమోను దాసుడైన ఒనేసిమును పరిశీలిద్దాము. మరియు చివరిగా, ఫిలేమోను మరియు ఒనేసిము మధ్య జరిగిన సంఘటనలో పౌలు వ్యవహరించినప్పుడు సాక్షులుగా పనిచేసిన వ్యక్తులను గూర్చి పరిశీలిద్దాము. పౌలు ఈ పత్రికను వ్రాసిన ఫిలేమోను అను వ్యక్తితో ఆరంభిద్దాము.

### ఫిలేమోను

ఫిలేమోను యొక్క స్వగ్రామము పౌలు పత్రికలో ప్రస్తావించబడలేదు. అయితే పౌలు కొలస్సీయులకు వ్రాసిన పత్రిక నాల్గవ అధ్యాయం తొమ్మిదవ వచనములో, ఫిలేమోను బానిసయైన ఒనేసిము కొలస్సీ పట్టణమునకు చెందినవాడు అని సూచించాడు. అక్కడ పౌలు ఇలా వ్రాశాడు:



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు,మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ను thirdmill.org నందు సందర్శించండి.

> నమ్మకమైన ప్రియసహోదరుడైన ఒనేసిము ... యొద్దనుండి వచ్చినవాడే (కొలస్సయులకు 4:9).

కొలస్సీ పత్రిక వ్రాసినప్పుడు ఒనేసిము తన యజమానుడైన ఫిలేమోను యొద్ద ఉన్నాడు గనుక ఫిలేమోను కూడా కొలస్సీ పట్టణములో ఉండియుండవచ్చును. కొలస్సీ పట్టణము, లవొదికయ మరియు హిరాపోలిస్ అను పట్టణముల సమీపమున లైకస్ లోయలోని ఒక చిన్న పట్టణముగా ఉంది. లైకస్ లోయ ఆసియాలోని రోమా ప్రాంతములోని ఫ్రుగియ ప్రాంతములో ఉంది, దీనిని ఆధునిక కాలంలో చిన్న ఆసియా అని పిలుస్తారు.

కొలస్సీ పట్టణములో ఇతర విశ్వాసులకు పరిచర్య చేయుటలో ఫిలేమోను చాలా చురుకుగా ఉన్నట్లు కనిపిస్తాడు. ఉదాహరణకు, ఫిలేమోను 7లో, ఫిలేమోను ఇతర విశ్వాసుల యొక్క హృదయాలకు ఆనందము కలుగజేశాడు అని పౌలు మాట్లాడాడు. పౌలు ఫిలేమోనును చాలా ఉన్నతముగా భావించాడు గనుక 17వ వచనములో ఫిలేమోనును సువార్త పరిచర్యలో తన భాగస్వామిగా గుర్తించాడు. మరియు 2వ వచనములో ఫిలేమోనును స్థానిక సంఘముకు అతిధేయుడుగా కూడా గుర్తించాడు. అంతేగాక, ఫిలేమోను పౌలుతో ముఖ్యమైన చరిత్రను కూడా పంచుకున్నాడు అనిపిస్తుంది, అది వారి మధ్య ఒక బలమైన బంధమును ఏర్పాటు చేసింది. ఫిలేమోను 19లో పౌలు ఫిలేమోనుకు ఇచ్చిన జ్ఞాపికను పరిశీలించండి:

> నీ ఆత్మవిషయములో నీవే నాకు ఋణపడియున్నావు (ఫిలేమోను 19).

సాధ్యమైనంత వరకు, ఫిలేమోనును విశ్వాసములోకి నడిపించినది తానే అని పౌలు ఉద్దేశించియుండవచ్చు. అయితే, అతడు వేరే విధంగా కూడా ఫిలేమోను జీవితమును రక్షించాడు అని చెప్పుట కూడా సాధ్యమే. ఏదేమైనప్పటికీ, ఫిలేమోను పౌలుకు చాలా ఋణపడియున్నాడు.

పౌలు చెరసాలలో నుండి విడిపించబడాలి అని ఫిలేమోను చేసిన ప్రార్థనలోను మరియు చెరసాలలో నుండి విడిపించబడిన తరువాత ఫిలేమోనుతో బస చేయుటకు పౌలు వేసిన ప్రణాళికలోను వారి యొక్క బలమైన బంధమును మనం చూస్తాము. దీనిని గూర్చి ఫిలేమోను 22లో పౌలు మాట్లాడిన మాటలను మనం చదువుతాము:

> అంతేకాదు, నీ ప్రార్థనల మూలముగా నేను నీకు అనుగ్రహింపబడుదునని నిరీక్షించుచున్నాను గనుక నా నిమిత్తము బస సిద్ధము చేయుము (ఫిలేమోను 22).

పౌలుకు ఫిలేమోను ఎలా పరిచయమైయ్యాడో బైబిలు వివరించదు. అయితే మనము మునుపటి పాఠములలో చూచినట్లుగా, పౌలు తన యొక్క రెండు మరియు మూడవ మిషనరీ యాత్రలలో అతడు ఫ్రుగియగుండా ప్రయాణించాడు అని అవి చెబుతాయి. కాని ఇప్పటికే మనము చూచినట్లుగా, లైకస్



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు,మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ను thirdmill.org నందు సందర్శించండి.

లోయలోని సంఘములతో పౌలుకు పెద్దగా పరిచయం లేదు. కాని, వాస్తవమేమిటంటే, పౌలు మరియు ఫిలేమోను స్నేహితులు ఎలా అయ్యారో మనకు తెలియదు. కాని వారు ఒకరికొకరు బాగా తెలుసు అని మాత్రం నిశ్చయంగా మనం చెప్పగలము.

ఫిలేమోనును పరిచయం చేశాము కాబట్టి, మనము పరిగణించవలసిన రెండవ వ్యక్తి ఒనేసిము, అతడు ఫిలేమోను యొక్క బానిస — గ్రీకు భాషలో *డులోస్* (δοῦλος) — దీనిని "సేవకుడు" లేక "దాసుడు" అని కూడా అనువదించవచ్చు.

## ఒనేసిము

క్రొత్త నిబంధనలో మనము బానిసత్వమును గూర్చి లేక బానిసలను గూర్చి చదువునప్పుడు, మనము సాధారణంగా గృహ బానిసత్వము అని ఆలోచించునట్లు పొరపడుతుంటాము. ఇది ఈ మధ్య శతాబ్దములలో ఐరోపా, ఉత్తర మరియు దక్షిణ అమెరికాలలో ఉనికిలో ఉండేది. విచారకరముగా, ఈ గృహ బానిసత్వము నేడు కూడా ప్రపంచములోని కొన్ని భాగములలో కొనసాగుతూనే ఉంది. గృహ బానిసత్వములో, బానిసలు వారి ప్రస్తుత మరియు భవిష్యత్ పిల్లలతో పాటు, ఎలాంటి చట్టపరమైన భద్రతలు లేకుండా కేవలం వస్తువుల వలె అమ్మబడుతుంటారు మరియు కొనబడతారు. అయితే ఫిలేమోను పత్రికను గూర్చి మరి ఉత్తమమైన అవగాహనను పొందుటకు, మొదటి శతాబ్దపు రోమా సామ్రాజ్యములో కనీసం సిద్ధాంతపరముగానైనా, మనము బానిసత్వము యొక్క స్వభావమును దృష్టిలో ఉంచుకోవాలి.

మొదటి శతాబ్దపు రోమా సామ్రాజ్యములో, బానిసత్వము లేక బానిసలుగా ఉండుట సర్వసాధారణమైన విషయము. సామ్రాజ్యంలోని జనాభాలో మూడువంతులు పలు రకాల బానిసలుగా ఉండేవారు. బానిసలకు సంపన్నులు యజమానులుగా ఉండేవారు, మరియు వారి స్థితి ఎక్కువగా వారి యజమానుల యొక్క సామాజిక స్థితి మీద ఆధారపడి ఉండేది. కొందరు రోమా బానిసలు నిరక్షరాస్యులు మరియు అల్పస్థాయి పనులను చేసేవారు, అయితే మరికొందరు అక్షరాస్యులుగా, కొందరు ఉన్నత చదువులు చదివినవారిగా ఉండి, తమ విద్యకు అనుగుణంగా పనిచేసేవారు. వారు గృహ నిర్వాహకులు, అకౌంటెంట్లు, శిక్షకులు, లేదా అనేక ఇతర పనులను చేసేవారు.

సాధరణంగా బానిసలుగా ఉండుటకంటే స్వతంత్రులుగా ఉండుట మేలైనప్పటికీ, రోమా సామ్రాజ్యములో నిరాశ్రయులుగా ఉన్న చాలామంది పేదవారు తమ అనుదిన ఆహారము మరియు ఆశ్రయము కొరకు తమ్మునుతాము స్వచ్ఛందంగా బానిసత్వానికి అప్పగించుకునేవారని గమనించుట చాలా అవసరము. మరియు ఆదిమ సంఘములో, కొందరు క్రైస్తవులు రోగులు మరియు పేదల కొరకు ధనమును పోగుచేయుటకు తమ్మునుతాము బానిసలుగా అమ్ముకునేవారని ఆదిమ సంఘములో బైబిలు వెలుపల ఉన్న ఇతర చారిత్రిక రికార్డుల ద్వారా మనకు తెలుసు.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు,మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ను thirdmill.org నందు సందర్శించండి.

సాధారణంగా మాట్లాడితే, యజమానులకు తమ బానిసల మీద ఉన్న హక్కులు నిర్దిష్టమైనవి కావు అని తెలుసుకొనుట కూడా చాలా ప్రాముఖ్యమైయున్నది. బానిసలు, తమ సొంత ధనమును కలిగియుండుటకు మరియు ఆస్తులను కూడబెట్టుకొనుటకు రోమా చట్టము అనుమతి ఇచ్చింది. వారు తమ యజమానుల నుండి స్వాతంత్ర్యమును కొనుగోలు చేసుకొని, తమ సొంత బానిసలను కలిగియుండు అవకాశము కూడా ఉండినది. మరియు ఈ హక్కులు మాత్రమే కాకుండా, చాలామంది బానిసలు విడుదల చేయబడ్డారు, అనగా, ఈ ఆచారము చట్టములో ఇవ్వబడనప్పటికీ కూడా ముప్పై సంవత్సరములు వచ్చిన తరువాత వారు స్వాతంత్ర్యము పొందారు.

> పౌలు ఫిలేమోనుకు వ్రాసిన పత్రికను నిజముగా అర్థము చేసుకొనుటకు, రోమా ప్రపంచములో బానిసత్వము ఎలా ఉండేదో మనము సరిగా అర్థము చేసుకోవాలి. ఎందుకంటే బానిసత్వమును గూర్చి మనము కలిగియున్న ఆధునిక అవగాహన రోమాలో ఉండిన బానిసత్వము కంటే భిన్నమైనదిగా ఉన్నది. అమెరికా పౌర యుద్ధమునకు ముందు దక్షిణ అమెరికా ప్రాంతములలో మనుగడలో ఉండిన బానిసత్వము ద్వారా మన అవగాహన ఎక్కువగా ప్రభావితము చేయబడియున్నది, దానిలో మరొక దేశమునకు చెందిన ప్రజలను వారి గృహముల నుండి ఈడ్చుకొనివచ్చి, కుటుంబముల నుండి దూరము చేసి, ఘోరమైన, దయనీయమైన జీవితములు జీవించుటకు అమ్మివేసేవారు… అయితే రోమా సంస్కృతిలో, చాలాసార్లు కుటుంబములో బానిసలు విద్యనభ్యసించినవారిగా ఉండేవారు కాబట్టి, బానిసత్వము చాలా భిన్నముగా ఉండేది. వారికి కుటుంబములో అధికారము మరియు బాధ్యత ఉండేవి. మనము బానిసత్వమును గూర్చి చేయు ఆలోచనకు భిన్నముగా వారి జీవితము ఉండేది. మరియు చాలాసార్లు ప్రజలు ఒక గృహమును పొందుకొని, బ్రతికి బట్టకట్టుటకు తమను తాము స్వచ్చంధముగా బానిసత్వమునకు అప్పగించుకునేవారు. అంతేగాక, రోమా సామ్రాజ్యములోని ప్రజలకు బానిసత్వము నుండి స్వాతంత్ర్యమును పొందుట చాలా సులభంగా ఉండేది — వారు అలా చేసియుండవచ్చు.
>
> — డా. డాన్ లఖీఖ్

ఒనేసిము ఫిలేమోను యొక్క దాసుడుగా ఉన్న కారణమును బట్టి, అతడు ఫిలేమోను ఇంటిలో సభ్యుడిగా ఉన్నాడు. అయితే అతని యజమానుడివలె కాకుండా, ఒనేసిము విశ్వాసి కాదు, కనీసం ఆరంభ విశ్వాసి కూడా కాదు. ఏదో ఒక కారణమును బట్టి, ఒనేసిము ఫిలేమోను గృహమును విడిచివెళ్లి, పౌలు

సహాయమును కోరాడు. మరియు అపొస్తలుడు అతనిని క్రీస్తునందు విశ్వాసములోనికి నడిపించి, అతనిని గాఢముగా ప్రేమించాడు. ఫిలేమోను 10-12లో ఈ విధంగా వ్రాస్తూ ఒనేసిము యెడల తనకున్న ప్రేమను పౌలు వ్యక్తపరచాడు:

> నా బంధకములలో నేను కనిన నా కుమారుడగు ఒనేసిము కోసరము నిన్ను వేడుకొనుచున్నాను ... నా ప్రాణము వంటివాడైన...నాకును....ప్రియ సహోదరుడు (ఫిలేమోను 10-12).

పౌలు ఒనేసిమును తన “కుమారుడు”గా సూచించాడు ఎందుకంటే క్రీస్తుయందు విశ్వాసములోకి అతనిని నడిపించాడు మరియు అతడు అతని యెడల తండ్రి ప్రేమను చూపించాడు.

ఫిలేమోను మరియు ఒనేసిముతో పాటు, ఫిలేమోనుకు అతడు చేయుచున్న నివేదనలో అతనికి సహాయకరముగా ఉండవచ్చు అని అతడు ఎంచిన కొన్ని సుపరిచితమైన సాక్షుల పేర్లను కూడా పౌలు ప్రస్తావించాడు. ఆ కొలస్సీ విశ్వాసులు ఎవరనగా అప్పియ, అర్ఖిప్పు మరియు ఎపఫ్రా, వీరు ఫిలేమోనుతో అనుబంధము కలిగియుండినవారు.

## సాక్షులు

ఫిలేమోను 1-2లో కనిపించే పరిచయములో అప్పియ మరియు అర్ఖిప్పును గూర్చి పౌలు ప్రస్తావించాడు. అక్కడ పౌలు ఏమి వ్రాశాడో వినండి:

> మా ప్రియుడును జతపనివాడునైన ఫిలేమోనుకును మన సహోదరియైన అప్పియకును, తోడి యోధుడైన అర్ఖిప్పునకును, నీ యింట ఉన్న సంఘమునకును (ఫిలేమోను 1-2).

అప్పియను పౌలు యొక్క “సహోదరి”గా ప్రస్తావించుట ఆమె ఒక విశ్వాసి అని సూచిస్తుంది. అయితే ఆమె ఇతర సంఘస్తుల కంటే ప్రత్యేకముగా ప్రస్తావించబడింది గనుక, ఆమె ఫిలేమోను ఇంటిలో సభ్యురాలు కావచ్చు – బహుశా అతని భార్యయై ఉండవచ్చును. అర్ఖిప్పు, స్థానిక సంఘములోని అతిథేయుడు అయ్యిండవచ్చు, అయితే ఫిలేమోను ఇంటిలో సంఘము కూడుకొనుచుండినట్లు ఈ వచనము చెబుతుంది అని కూడా మనము అర్థము చేసుకోవచ్చు. ఏదేమైనప్పటికీ, పత్రిక యొక్క స్వభావమును బట్టి చూస్తే, ఫిలేమోను గృహములో భాగముగానో లేదా స్థానిక సంఘ కాపరిగానో ఫిలేమోను మీద కొంత ప్రభావము చూపిన వ్యక్తిగా అతడు పేర్కొనబడ్డాడు.

ఎపఫ్రా విషయానికొస్తే, కొలస్సీ పట్టణములోని సంఘమును స్థాపించింది అతడే అని మునుపటి పాఠముల నుండి మనం జ్ఞాపకం చేసుకుంటాము. లైకస్ లోయలోని సంఘములు చెరసాలలోనున్న పౌలుకు

పరిచర్య చేయుటకు పంపించినది కూడా ఇతడే. ఆ సమయంలో అతడు పౌలుతో ఉన్నాడు గనుక, కొలస్సీలో స్థానిక సేవకునిగా పనిచేయలేకపోయాడు. అయితే సంఘములో అతనికున్న హోదాను బట్టి అతని అభిప్రాయము ప్రత్యేకంగా గుర్తించబడింది. కాబట్టి, ఎపఫ్రా నుండి వచ్చిన ఒక ప్రత్యేక శుభవందనమును పౌలు చేర్చాడు. ఫిలేమోను 23-24లో కనిపించే ఈ మాటలను వినండి:

> క్రీస్తుయేసునందు నాతోడి ఖైదీయైన ఎపఫ్రా, నా జతపనివారైన మార్కు, అరిస్తార్కు, దేమా, లూకా వందనములు చెప్పుచున్నారు (ఫిలేమోను 23-24).

ఎపఫ్రా నుండి వచ్చిన శుభవచనము జాబితాలో మొదటిగా ఉంది మరియు ఇది ఇతరుల శుభవచనము కంటే సుదీర్ఘమైనదిగా మరియు భిన్నంగా ఉందను విషయం గమనించండి. ఎపఫ్రాను గూర్చిన ఈ ఉద్ఘాటన, ఎపఫ్రా కేవలము శుభవచనము మాత్రమే తీసుకొనివచ్చుట లేదు అని ఫిలేమోనుకు తెలియజేసింది; పౌలు పత్రికకు ఫిలేమోను సరిగా స్పందిస్తాడని నిర్ధారించుకొనుటలో కూడా అతడు ఆసక్తి కలిగియున్నాడు.

పౌలు పత్రికలోని విషయముతో సన్నిహిత సంబంధం ఉన్న వ్యక్తులను పరిచయం చేశాము గనుక, సమస్యను చర్చించే స్థితిలో ఇప్పుడు మనం ఉన్నాము. పౌలు జోక్యం చేసుకొనే అవసరత ఏర్పడునట్లు సమస్య ఏమి వచ్చింది?

## సమస్య

కొందరు పనివారు మరియు దాసులు ఇతరుల కంటే ఎక్కువ కష్టపడి పనిచేస్తారు, మరియు కొందరు తమ బాధ్యతలను ఇతరుల కంటే నమ్మకముగా నిర్వర్తిస్తారు అనునది రహస్యమేమి కాదు. అనేక కారణముల వలన, అంత కష్టపడి పనిచేయని ఇతర పనివారు మరియు దాసులు కూడా ఉన్నారు. వారు తమ బాధ్యతలను అంగీకరించుటకు నిరాకరించి, వాటిని నెరవేర్చుటలో విఫలమవుతారు. దురదృష్టవశాత్తూ, ఒనేసిము ఇటువంటి వారిలో ఒకడిగా ఉన్నట్లు కనిపిస్తుంది. ఒనేసిము ఏమి చేసేవాడో మనకు పెద్దగా తెలియదుగాని, అతని వైఫల్యాలు, అది సోమరితనము కావచ్చు, నిర్లక్ష్య ధోరణి కావచ్చు, లేక కపటము కావచ్చు, ఒనేసిము ఒక రకమైన శిక్షను పొందునట్లు భయపడునంతగా తన యజమానునికి కోపము పుట్టించింది. కాబట్టి, ఈ శిక్ష నుండి తప్పించుకొనుటకు, ఒనేసిము ఫిలేమోను ఇంటిని విడిచిపెట్టి వెళ్లిపోయాడు.

ఫిలేమోను 11లో పౌలు ఒనేసిమును గూర్చి ఫిలేమోనుకు వ్రాసిన మాటలను గమనించండి:

> అతడు మునుపు నీకు నిష్ప్రయోజనమైనవాడే (ఫిలేమోను 11).

ఇక్కడ పద కేళి ఉంది. “ఒనేసిము” అను పేరు వాస్తవానికి ఒనినేమి (*ὀνίνημι*) అను గ్రీకు పదము నుండి తీసుకొనబడింది, “ఉపయోగకరమైనది” లేదా “ప్రయోజనకరమైనది” అని దీని అర్థం. అయితే ఒనేసిము నిష్ప్రయోజనమైనవాడుగా — అనగా సహాయకరముగా లేక ప్రయోజనముగా లేనివానిగా — రుజువుచేయబడినట్లు ఇక్కడ పౌలు చెప్పాడు. ఈ పదకేళి ద్వారా, ఫిలేమోను కుటుంబమునకు ఒనేసిము నిజముగా నిరుపయోగమైనవాడు లేదా నిష్ప్రయోజనమైనవాడుగా ఉన్నాడు అను విషయమును ఫిలేమోనుకు పౌలు తెలియజేశాడు. దీనికంటే దారుణంగా, ఫిలేమోను 18 ప్రకారం, ఒనేసిము ఫిలేమోనుకు గణనీయమైన నష్టమును కలిగించియుండవచ్చు. అక్కడ పౌలు వ్రాసిన మాటలు వినండి:

> అతడు నీకు ఏ నష్టమైనను కలుగజేసిన యెడలను, నీకు ఏమైన ఋణమున్న యెడలను, అది నా లెక్కలో చేర్చుము (ఫిలేమోను 18).

ఒనేసిము ఫిలేమోను యొద్ద దొంగిలించాడని సూచించునట్లుగా అనేకమంది వ్యాఖ్యాతలు ఈ వచనమును అర్థం చేసుకుంటారు, ఇది గృహ నౌకరులు మరియు బానిసలు ఆ దినములలో సాధారణముగా చేసిన నేరము అయ్యుండినది. అయితే ఒనేసిము గృహ వనరులను సరిగా ఉపయోగించకపోవడం, లేదా నష్టపరచడం లేదా ఆస్తిని నాశనం చేయడం వంటి ఇతర విధములుగా కూడా ఫిలేమోనుకు నష్టం కలిగించియుండవచ్చును. ఏదేమైనా, ఫిలేమోనుకు కోపం రావడం సమంజసమే అవుతుంది, మరియు ఒనేసిము ఫిలేమోనుకు భయపడుటకు ఒక మంచి కారణమే ఉంది. రోమా చట్టరీత్యా, యజమానులు బానిసలను తీవ్రంగా శిక్షించవచ్చు, దారుణంగా కూడా కొట్టవచ్చు. ఒనేసిము ఫిలేమోను యొక్క ఉగ్రతను బట్టి ఆందోళన చెందాడు గనుక భయముతో పారిపోయాడు. ఫిలేమోను 15లో పౌలు ఈ పరిస్థితిని గూర్చి నివేదించాడు, అక్కడ అతడు ఈ మాటలు వ్రాశాడు:

> నీయొద్ద ఎల్లప్పుడు ఉండుటకే కాబోలు అతడు కొద్దికాలము నిన్ను ఎడబాసి యుండెను (ఫిలేమోను 15).

స్పష్టంగా చెప్పాలంటే, ఒనేసిము వెళ్లిపోవాలని ఫిలేమోను స్వయంగా ఉద్దేశించలేదు, మరియు అతడు వెళ్లడాన్ని ఆమోదించియుండకపోవచ్చు. అయితే ఆ పరిస్థితిని అనుమతించుటకు దేవునికి సానుకూల కారణం ఉందని పౌలు సూచించాడు. ఈ యెడబాటు కాలము ద్వారా, దేవుడు ఒనేసిమును మార్చాడు గనుక అతడు ఫిలేమోనుకు గొప్ప ప్రయోజకుడయ్యాడు.

ఇప్పుడు, రోమా సామ్రాజ్యములో, ఈ విధంగా యజమానుల గృహమును విడిచిపెట్టిన బానిసలు తప్పించుకొని పారిపోయినవారు కాకపోవచ్చు. వారు తిరిగివచ్చే ఉద్దేశం లేకుండా పారిపోయినవారైతే, వారు తప్పించుకొని పారిపోయినవారవుతారు. అయితే బానిసలను తమ యజమానులతో రాజీచేయుటకు ఒక న్యాయవాదిని లేదా మధ్యవర్తిని వెదకుటకు, బానిసలు తాత్కాలికంగా తమ యజమానులను విడిచిపెట్టుటకు



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు,మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ను thirdmill.org నందు సందర్శించండి.

కూడా చట్టం అనుమతించింది. అనేకమంది రోమా న్యాయవాదులు ఈ సత్యమును నమోదుచేశారు. ఉదాహరణకు, క్రీ.శ. 98 మరియు 117 మధ్య వ్రాసిన వివియానస్, ఈ విధముగా వాదించాడు:

> ఒక బానిస తన యజమానుడిని విడిచి తన తల్లి యొద్దకు తిరిగి వెళ్తే, అతడు పారిపోయినవాడా అనే ప్రశ్న పరిగణలోకి తీసుకొనబడుతుంది; అతడు దాగుకొనుటకు పారిపోయి యజమాని యొద్దకు తిరిగిరానివాడైతే, అతడు పారిపోయినవాడుగా పరిగణించబడతాడు; కాని అతడు చేసిన కొన్ని తప్పులను తన తల్లి విన్నపము ద్వారా సరిచేయబడాలని కోరితే అతడు పారిపోయినవానిగా పరిగణించబడడు.

అదేవిధంగా, ప్రొక్యులస్, మొదటి శతాబ్దము యొక్క ఆరంభములో వ్రాస్తూ ఇలా అన్నాడు:

> తన యజమానుడు భౌతికంగా తనను శిక్షించాలనుకుంటున్న విషయం తనకు తెలిసి, తన తరపున విన్నపించున్నట్లు తన స్నేహితుడి యొద్దకు వెళ్లినట్లయితే, ఆ బానిస పారిపోయినవాడిగా పరిగణించబడడు.

మరియు పౌలుస్, రెండవ శతాబ్దము చివరిలో ఈ వ్యాఖ్యానము ఇచ్చాడు:

> ఒక బానిస తన యజమానుని యొక్క స్నేహితుడి యొద్దకు వెళ్లి అతని మధ్యవర్తిత్వమును కోరితే అతడు పారిపోయినవానిగా పరిగణించబడడు.

బానిసలు తమ యజమానుల నుండి స్వేచ్ఛను కోరి, సహాయం కొరకు మరొకరి యొద్దకు పారిపోవుటకు రోమా చట్టము అనుమతించిందని ఈ చట్టపరమైన వ్యాఖ్యలు తెలియజేస్తాయి. కాబట్టి, పౌలును తన న్యాయవాదిగా లేదా ఫిలేమోనుకు మరియు తనకు మధ్యవర్తిగా ఉండుమని కోరుటకు ఒనేసిము పారిపోయినట్లయితే, అతడు పారిపోయిన వ్యక్తిగా పరిగణించబడడు.

> ఫిలోమోనును గూర్చి మనము అర్థము చేసుకోవలసిన ఒక విషయం ఏమిటంటే, అమెరికాలో పారిపోయిన బానిసల కొరకు చట్టమును రూపొందించుటకు అది ఒక ఆధారముగా ఉపయోగించబడింది. కాబట్టి ఒనేసిము పారిపోయాడు — మరొకసారి అతడు ఏమైనా దొంగతనము చేశాడా, అతడు ఎందుకు పారిపోయాడు? — ఏది ఏమైనా, దేవుని సార్వభౌమత్వములో పౌలుతో కలిశాడు. పౌలు అతనిని తన కుమారునిగా పరిగణించాడు. పౌలు తనను తాను ఒనేసిముకు తండ్రిగా పరిగణించుకున్నాడు. అతడు ఒనేసిమును క్రీస్తులోనికి నడిపించాడు. కాబట్టి పౌలు అతనిని తన యొద్దే ఉందుకోవాలని చూచుట లేదు, ఎందుకంటే ఒకవేళ అతడు అలా చేసిన యెడల, అతడు అతనిని ఫిలేమోను క్రైస్తవుడు కాబట్టి అతని యొద్దకు తిరిగి

**పంపేవాడు కాదు, మరియు అతనిని స్వతంత్రుని చేసేవాడు కాదు. కాబట్టి అతడు అతనిని తన యొద్ద ఉంచుకోలేదు. అతడు ఒకవేళ తన యొద్దనే ఉంచుకోదలిస్తే, అతనిని దాచిపెట్టియుండేవాడు, లేక మరొక ప్రాంతమునకు తీసుకొని వెళ్లిపోయేవాడు.**

— డా. థడేయస్ జే. జేమ్స్. జూ.

సంగ్రహంగా, ఫిలేమోను ఇంటిలో ప్రప్రథమ సమస్య ఏమిటంటే ఒనేసిము ఫిలేమోనుకు కొంత నష్టం కలిగించాడు, అది ఉద్దేశపూర్వకంగా కావచ్చు లేదా అనుకోకుండా కావచ్చు, నిర్లక్ష్యంగా, సోమరితనం లేదా దుర్మార్గతవలన కావచ్చు. మరియు ఒనేసిము మరియు ఫిలేమోను మధ్య ఉద్రిక్తత కారణంగా ఈ సమస్య మరింత పెరిగింది. ఈ ఉద్రిక్తత బహుశా ఫిలేమోను కోపము మరియు ఒనేసిముకు క్రమశిక్షణ చెప్పాలను అతని ఉద్దేశ్యము, మరియు ఒనేసిము యొక్క భయము ద్వారా కలిగింది. చివరికి, ఈ ఉద్రిక్తత ఫిలేమోను నుండి ఒనేసిము పారిపోవుటకు దారితీసింది. ఒనేసిము పారిపోయినవాడని ఫిలేమోను భావించియుంటాడు. కాని, ఒనేసిము యొక్క నిజమైన ఉద్దేశాలు చూడవలసి ఉంది.

పౌలు ఫిలేమోనుకు వ్రాసిన ఈ పత్రికలోని వ్యక్తులను మరియు పౌలు చర్చించిన సమస్యను మనం గుర్తించాము గనుక, ఫిలేమోను మరియు ఒనేసిము మధ్య పౌలు చేసిన మధ్యవర్తిత్వమును ఇప్పుడు చూద్దాము.

## మధ్యవర్తిత్వము

పౌలు యొక్క మధ్యవర్తిత్వమును మనం పరిగణిస్తూ, రెండు విషయాలను మనం చూద్దాము: మొదటిగా, పౌలు న్యాయవాదిగా ఉండాలని ఒనేసిము చేసిన విన్నపము; మరియు రెండవదిగా, ఒనేసిము పక్షముగా వాదించుటకు పౌలు ఒప్పందము. పౌలుకు ఒనేసిము చేసిన విన్నపమును మొదటిగా చూద్దాము.

### ఒనేసిము విన్నపము

ఈ సమయంలో, పౌలు చెరసాలలో ఉన్నాడు. మునుపటి పాఠములలో మనం చెప్పినట్లుగా, అతడు కైసరియ మరిటిమలో ఉన్నాడు అనునది సాధ్యమైనప్పటికీ, అతడు చాలా మట్టుకు రోమా చెరసాలలో ఉండియుండవచ్చు. అతడు రోమాలో ఉన్నా లేదా కైసరియ మరిటిమలో ఉన్నా, ఫిలేమోను నివసించే కొలస్సీ పట్టణముకు చాలా దూరముగా ఉన్నాడు. కొందరు పండితుల అభిప్రాయం ప్రకారం, ఒనేసిము పౌలును న్యాయవాదిగా లేదా మధ్యవర్తిగా కోరుటకు దూరము చాలా ఎక్కువగా ఉంది. తత్ఫలితంగా, ఫిలేమోనుకు దూరముగా ఒక క్రొత్త జీవితమును ఆరంభించుటకు ఒనేసిము ప్రయత్నించుచుండగా అనుకోకుండా మధ్యలో పౌలును కలిశాడని వారు అంటారు.

ఇప్పుడు, ఫిలేమోను యొద్ద నుండి పారిపోయినప్పుడు ఒనేసిము మనసులో ఏముందో లేఖనము మనకు తెలియజేయదను విషయమును మనం ఒప్పుకోవాలి. లేదా చెరసాలలోని పౌలును అతడు ఎలా కలిసాడో కూడా అది మనకు తెలియజేయదు. ఏదేమైనా, పౌలు తన న్యాయవాదిగా ఉండాలని ఒనేసిము కోరుతున్నట్లు లేఖనము కొన్ని వివరాలను అందిస్తుంది. ఒక విధంగా, పౌలు చెరసాలలో వేయబడిన పట్టణముకు ఒనేసిము వెళ్లాడు. మరియు చెరసాలలోని పౌలును చూసుకోవడానికి కొలస్సీ సంఘము ఎపఫ్రాను పంపింది గనుక పౌలు అక్కడ నివసించాడని అతనికి బాగా తెలుసు. కొలస్సయులకు 4:12-13లో దీనిని గూర్చి మనం చదువుతాము, అక్కడ పౌలు ఈ మాటలు వ్రాశాడు:

> మీలో ఒకడును క్రీస్తుయేసు దాసుడునైన ఎపఫ్రా మీకు వందనములు చెప్పుచున్నాడు; మీరు సంపూర్ణులును, ప్రతి విషయములో దేవుని చిత్తమునుగూర్చి సంపూర్ణాత్మ నిశ్చయతగలవారునై నిలుకడగా ఉండవలెనని యితడెల్లప్పుడును మీకొరకు తన ప్రార్థనలలో పోరాడుచున్నాడు. ఇతడు మీకొరకును, లవొదికయవారి కొరకును, హియెరా పొలివారికొరకును బహు ప్రయాసపడుచున్నాడని యితనినిగూర్చి సాక్ష్యమిచ్చుచున్నాను (కొలస్సయులకు 4:12-13).

ఒనేసిము కొలస్సీ పట్టణపువాడుగా ఉన్నాడు, మరియు అతని యజమానుడైన ఫిలేమోను ఆ సంఘములో ముఖ్య సభ్యుడుగా ఉన్నాడు గనుక, పౌలు ఎక్కడ ఉన్నాడో ఒనేసిముకు బహుశా తెలిసియుండవచ్చు. అంతేగాక, పట్టణములో ఒకసారి, ఒనేసిము పౌలును కలవాలనుకున్నాడు. పౌలు గృహనిర్బంధములో ఉన్నాడు గనుక అతడు స్వేచ్ఛగా తిరుగలేకపోయాడు. కాబట్టి, ఒనేసిము అనుకోకుండా అతనిని కలిశాడని భావించుట కష్టముగా ఉంటుంది. ఒనేసిము ఒక ఉద్దేశ్యముతో పౌలు యొద్దకు వెళ్లాడు అని చెప్పుట సమంజసంగా ఉంటుంది.

చివరికి, ఒనేసిము పౌలుకు ఇష్టత కలిగించిన తరువాతనే పౌలు ఫిలేమోనుకు పత్రిక వ్రాశాడు. పౌలు ఫిలేమోనుకు వ్రాసిన పత్రికలో, తాను ఒనేసిమును క్రైస్తవ్యంలోకి మార్చానని, మరియు ఒనేసిము చెరసాలలోని పౌలుకు పరిచర్య చేశాడని అతడు సూచించాడు. మరోమాటల్లో, ఒనేసిము తన్నుతాను పౌలుకు నిరూపించుకొనిన తరువాతనే పౌలు ఒనేసిము పక్షమున మాట్లాడాడు. ఒనేసిము పౌలును న్యాయవాదిగా పొందుటకు అతని యొద్ద చాలాకాలం ఉన్నాడు గనుక, తన పరిస్థితిలో పౌలు పూర్తిగా సహాయం చేశాడని ఇది సూచిస్తుంది.

పౌలు తనకు న్యాయవాదిగా ఉండాలను ఒనేసిము విన్నపమును పరిగణలోకి తీసుకున్నాము గనుక, తన యజమానుడైన ఫిలేమోను యెదుట ఒనేసిము పక్షమున మాట్లాడుటకు పౌలు చేసిన ఒప్పందమును చూచుటకు ఇప్పుడు సిద్ధముగా ఉన్నాము.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు,మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ను thirdmill.org నందు సందర్శించండి.

## పౌలు ఒప్పందము

ఒనేసిము మరియు ఫిలేమోనుకు మధ్య మధ్యవర్తిత్వమును చేయుటకు పౌలు వెంటనే ఒప్పుకోలేదు. పైగా, ఒనేసిము ఒక నిష్ప్రయోజనకరమైన దాసుడు, మరియు ఫిలేమోను మంచివాడు, ప్రేమగల వ్యక్తియై ఉన్నాడు. ఒనేసిమును క్రమశిక్షణలో పెట్టుటకు ఫిలేమోనుకు అధికారం ఉంది, మరియు అతడు దీనిని అన్యాయంగానో లేదా అనుచితంగానో చేయాలని యోచించినట్లు ఎటువంటి సూచనలు లేవు. ఒనేసిమును శిక్షించుటకు ఫిలేమోనుకు పరిపూర్ణ హక్కు ఉన్నది. కాబట్టి, పౌలు ఒనేసిమును సమర్థించవలసియుంటే, అతడు కనికరమును కోరవలసియుండెను. మరియు ఒనేసిము మీద దయ చూపించుమని అడిగే ముందు, ఒనేసిము నిజముగా పశ్చాత్తప్తుడుగా ఉన్నాడా లేదా అనేది మొదటిగా అతడు చూడాలి.

ఈ విషయంలో పౌలు ఆరంభములో చూపిన విముఖత ప్రశంశనీయమైనదిగా ఉంది. పైగా, తప్పుచేసినందుకు శిక్ష పడుతుందనే భయంలో ఉన్నవారిని వెంటనే క్షమించడం అవివేకమైన పని అవుతుంది. ఈ విషయము మీద రోమా 13:4లో పౌలు మాట్లాడిన మాటలను వినండి, అక్కడ పౌర అధికారులను గూర్చి అతడు ఈ విధంగా మాట్లాడాడు:

> నీకు మేలు కలుగుటకు అధికారులు దేవుని పరిచారకులు... నీవు చెడ్డది చేసినయెడల భయపడుము, వారు ఊరకయే ఖడ్గము ధరింపరు; కీడు చేయువానిమీద ఆగ్రహము చూపుటకై వారు ప్రతికారము చేయు దేవుని పరిచారకులు (రోమీయులకు 13:4).

ఇదే సూత్రము అనేక సంబంధములకు అనువర్తించబడుతుంది, తల్లిదండ్రులు మరియు పిల్లల మధ్య సంబంధము వంటి అధికారిక వ్యవస్థలకు, మరియు మొదటి శతాబ్దపు రోమా సామ్రాజ్యములో యజమానులు మరియు బానిసల మధ్య సంబంధములు వంటి సాంఘిక వ్యవస్థలకు కూడా ఇది అనువర్తించబడుతుంది. అధికారము కలిగిన దేవుని పరిచారకులు సరైన శిక్షలను అమలుచేస్తారు ఎందుకంటే ఇది సరియైన పనియై ఉంది. కాబట్టి, ఒక బానిస లేదా దాసుడు తన యజమానుని యొక్క స్నేహితుడిని సహాయం కోరినప్పుడు, అది సరైన పనేనా అని సరిగా ఆలోచన చేయకుండా ఆ స్నేహితుడు యజమానునితో మాట్లాడలేడు అనేది బహుశా సముచితమైనది మరియు సాధారణ విషయమైయున్నది.

ఉదాహరణకు, లేఖనముల వెలుపల, ఒక రోమా బానిస సహాయము కొరకు తన యజమాని స్నేహితుడిని విన్నపించుకొనిన ఒక చారిత్రిక సంఘటనను పరిగణిద్దాము. క్రీ.శ. 111కు కొంచెం ముందు, రోమా సెనేటర్ ప్లిని ద యంగర్ తన స్నేహితుడైన సబినియేనస్ కు సబినియేనస్ కొరకు పనిచేసిన ఒక స్వతంత్రుని తరుపున ఒక లేఖ వ్రాశాడు. మరియు చరిత్రయందంతటా ఈ లేఖ మన కొరకు భద్రపరచబడింది. ప్లిని లేఖ నుండి ఈ సారాంశమును వినండి:

> నీవు కోపంగా ఉన్నావని నీవు నాతో చెప్పిన నీ యొక్క స్వతంత్రుడు, నన్ను నీవు అన్నట్లుగా నా పాదముల యొద్ద పడి నన్ను అంటిపెట్టుకొనియున్నాడు. అతడు దుఃఖముతో నా సహాయము కోరాడు … నిజమైన తన పశ్చాత్తాపములబట్టి నన్ను ఒప్పించాడు. తప్పుచేశానని అతడు గ్రహించాడుగనుక అతడు పునరుద్ధరించబడ్డాడని నేను నమ్ముతున్నాను,…అతని యౌవ్వనమును, దుఃఖమునుబట్టి అదేవిధంగా నీ సహృదయమునుబట్టి వానిని అంగీకరించుము, మరియు అతనిని బాధపెట్టవద్దు లేదా నిన్ను నీవు బాధపట్టుకొనవద్దు.

ఒనేసిము వలెనే, సబినియేనస్ కు చెందిన ఈ స్వతంత్రుడు యజమానుని యొక్క స్నేహితుని సహాయము కొరకు చూశాడు. మరియు పౌలువలెనే, స్వతంత్రుడు తన పశ్చాత్తాపమును మరియు సదుద్దేశ్యమును నిరూపించేవరకు  ప్లిని మధ్యవర్తిత్వముకు అంగీకరించలేదు. కాబట్టి, ఒనేసిము తన సదుద్దేశ్యమును బట్టి అపొస్తలుని ఒప్పించడానికి పౌలుతో కలసి కొంతకాలం ఉన్నాడు అని భావించుట ఉత్తమమైనది. మరియు ఈ సమయంలో, పౌలు ఒనేసిముకు సువార్త ప్రకటించాడు, మరియు పరిశుద్ధాత్ముడు అతనిని క్రీస్తుయందు విశ్వాసములోకి నడిపించాడు. నిజమైన మారుమనస్సు ఎల్లప్పుడు పాపముల పశ్చాత్తాపముతో అనుసంధానంగా ఉంటుంది గనుక, ఫిలేమోనుకు కోపం కలిగించిన ఒనేసిము పాపములన్నిటి విషయములో అతడు పశ్చాత్తాపం పొందాడని చెప్పి ముగించుట సమంజసంగా ఉంటుంది. మరియు క్రీస్తుయందు కనుగొనిన ఈ నూతన జీవముతో, ఒనేసిము ఒక నూతన వ్యక్తిగా మారి, చెరసాలలోని అపొస్తలునికి పరిచర్య చేయుటకు తన్నుతాను సమర్పించుకున్నాడు. ప్రతిగా, పౌలు, ఈ నూతనమైన దేవుని బిడ్డను జాగ్రత్తగా చూసుకున్నాడు మరియు కుమారునిగా అతనిని ప్రేమించాడు.

> ఒనేసిము "అతని హృదయము" అని పౌలు చెబుతున్నాడు. మనము పౌలు యొక్క యూదా నేపథ్యమును అర్థము చేసుకోవలసియున్నది. ఒక యూదునికి, హృదయము అనునది, ఒకని భావనలకు కేంద్రము, ఒకని ఆసక్తులకు పీఠము, ఒకని సర్వమునకు మరియు జ్ఞానమునకు స్థావరం అయ్యున్నది. ఒకని సమస్తము హృదయములో ఉంటుంది… కాబట్టి, ఒనేసిము నా హృదయము అని పౌలు చెబుతున్నప్పుడు, ఒనేసిము అతనికి ఎంత ప్రియునిగా ఉన్నాడు? ఒనేసిము అతనికి ఎంత ప్రాముఖ్యమైనవానిగా ఉన్నాడు? మరియు వారి మధ్య ఒక బలమైన బంధము మరియు ఒక సంబంధము బలపరచబడినది అని ఫిలేమోను అర్థము చేసుకొనునట్లు అతడు మరలా ఫిలేమోనుకు చెబుతున్నాడు. కాబట్టి, అతడు అలా చెప్పినప్పుడు, అది ఒక కుమారుని పట్ల తండ్రి యొక్క ప్రేమను పోలియున్నది. ఒనేసిము మరియు పౌలు మధ్య బలపడిన సంబంధము యొక్క లోతు ఇదే.

— డా. థడేయస్ జే. జేమ్స్. జు.

ఒనేసిము పౌలు దయను పొందిన తరువాత, అతడు ఫిలేమోను యొద్దకు వెళ్లుట సరైనదిగా ఉంది. కాబట్టి, ఒనేసిము పౌలు ఇచ్చిన మధ్యవర్తిత్వ పత్రికను చేతపట్టుకొని కొలస్సీకి బయలుదేరాడు. పౌలు ఫిలేమోనుకు వ్రాసిన పత్రిక ప్రకారం, చట్టరీత్యా ఒనేసిము పారిపోయినవానిగాగాక పౌలుతోనే ఉన్నాడు. అయితే నైతికంగా ఇది ఉత్తమమైన పరిష్కారంగా లేదు. బదులుగా, దాతృత్వం మరియు సయోధ్య అను క్రైస్తవ విలువలు ఒనేసిము ఫిలేమోను యొద్దకు తిరిగి వెళ్లాలని కోరాయి. ఫిలేమోను 12-16లో పౌలు యొక్క వాదన ఇదే, అక్కడ పౌలు ఈ విధముగా వ్రాశాడు:

> నా ప్రాణము వంటివాడైన అతనిని నీయొద్దకు తిరిగి పంపియున్నాను. నాయొద్ద అతని నుంచుకొనవలెనని యుంటిని గాని...నీ ఉపకారము బలవంతముచేతనైనట్టు కాక స్వేచ్ఛాపూర్వకమైనదిగా ఉండవలెనని, నీ సమ్మతిలేక యేమియు చేయుటకు నాకిష్టములేదు...ప్రియ సహోదరుడుగాను, విశేషముగా నాకును, శరీరవిషయమును ప్రభువు విషయమును మరి విశేషముగా నీకును, ప్రియ సహోదరుడు (ఫిలేమోను 12-16).

ఒనేసిము తన యొద్దనే ఉండాలని పౌలు ఆశించియుండినప్పటికీ, పౌలు ఒనేసిమును ఫిలేమోను యొద్దకు పంపివేశాడు. ఫిలేమోను తీసుకొను ఏ నిర్ణయమైనా స్వచ్ఛంధంగా ఉండాలిగాని, బలవంతముగా ఉండకూడదు అని అతడు కోరాడు. క్రీస్తునందు సహోదరుల వలె ఫిలేమోను మరియు ఒనేసిము సమాధానపడాలని అతడు కోరాడు. బహుశా, ఈ సయోధ్య ముఖాముఖి సమావేశం ద్వారా నెరవేర్చబడితే బాగుండేది, ఇందులో ఒనేసిము పశ్చాత్తాపపడి ఫిలేమోను క్షమాపణను అడుగుతాడు, మరియు ఫిలేమోను క్షమించి ఒనేసిమును అంగీకరిస్తాడు. మరియు గాఢముగా ప్రేమించే క్రైస్తవుడని ఫిలేమోనును ప్రశంసించుటతో పాటుగా, ఒనేసిము పట్ల పౌలు యొక్క బలమైన మధ్యవర్తిత్వము బట్టి ఈ ఫలితమును పౌలు ఆశించాడు.

పౌలు ఫిలేమోనుకు వ్రాసిన పత్రిక యొక్క నేపథ్యమును ఇప్పటి వరకు మనము చూశాము కాబట్టి, ఇప్పుడు దాని ఆకృతి మరియు విషయ సూచికను చూచుటకు సిద్ధముగా ఉన్నాము. ఒనేసిము మరియు ఫిలేమోను మధ్య మధ్యవర్తిత్వం చేయుటకు పౌలు ఉపయోగించిన ఒక ప్రత్యేకమైన వ్యూహమును ఇప్పుడు చూద్దాము.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు,మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ను thirdmill.org నందు సందర్శించండి.

## ఆకృతి & విషయ సూచిక

పౌలు ఫిలేమోనుకు వ్రాసిన పత్రిక అనేక విధాలుగా ప్రత్యేకమైనదిగా ఉంది. ఒక విధంగా, బోధన మీద దృష్టిపెట్టని ఏకైక ప్రామాణిక గ్రంథ పత్రికగా ఉంది. ఫిలేమోను పత్రికలో, పౌలు ఒక బోధకునిగా కాకుండా ఒక న్యాయవాదిగా మరియు స్నేహితునిగా వ్రాశాడు. మరొక విధంగా, దాదాపు ప్రతి ఇతర పత్రికలో, పౌలు నేరుగా తన అపొస్తులత్వ అధికారమును గూర్చి ప్రస్తావిస్తూ, అతడు చెప్పినట్లుగా జరగాలి అని అజ్ఞాపించేవాడు. అయితే ఫిలేమోను పత్రికలో, ఫిలేమోనును ఆజ్ఞాపించకూడదని పౌలు స్పష్టముగా నిర్ణయించుకున్నాడు. బదులుగా, సువార్త విషయంలో జతపనివానిగా అతనిని సంప్రదించి, అతని సహాయం కోరాడు. అంతేగాక, ఫిలేమోనుకు వ్రాసిన పత్రిక పౌలు యొక్క అత్యంత వ్యక్తిగతమైన పత్రికగా ఉన్నది. పౌలు ఒనేసిము మరియు ఫిలేమోను పట్ల తన లోతైన ఆసక్తిని వ్యక్తపరచి, వారి స్నేహము ఆధారముగా విన్నపములను చేశాడు.

క్లుప్తంగా చెప్పాలంటే, ఫిలేమోను పత్రికలో, క్రియాత్మకంగా విధేయత చూపించు, బాధ్యత తీసుకొను, ఇతరులను జవాబుదారులుగా యెంచు మరియు క్రీస్తు ప్రేమను వ్యక్తపరచు వ్యక్తిని చూస్తాము. కాబట్టి, ఈ పత్రిక యొక్క వివరములను మనము చూచుచుండగా, పౌలు యొక్క క్రైస్తవ వైఖరులు మరియు క్రియల మీద మనము ప్రత్యేకమైన ఆసక్తిని పెడదాము. ఇతర చెరసాల పత్రికలలో అతడు బోధించిన అనేక ఆదర్శములను అతడు ఆచరణలో పెట్టు విధానమును ఇక్కడ మనము ఉద్ఘాటిద్దాము.

పౌలు ఫిలేమోనుకు వ్రాసిన పత్రికలోని ఆకృతి మరియు విషయసూచిక పైన మన చర్చ స్వయంగా పత్రిక యొక్క నిర్మాణమునే అనుసరిస్తుంది:

- 1-3లో అభివందముతో ఆరంభమవుతుంది,
- 4-7లో ఫిలేమోనుకు పౌలు తెలిపిన కృతజ్ఞతలను తెలియజేస్తూ కొనసాగిస్తుంది,
- 8-21లో ఒనేసిము పక్షమున పౌలు యొక్క విన్నపముతో ముందుకు సాగి,
- చివరిగా 22-25 వచనములలో తుది శుభవచనములతో ముగుస్తుంది.

1-3 వచనములలో ఉన్న అభివందముతో ఆరంభిద్దాము.

## అభివందనం (ఫిలేమోను 1-3)

అభివందనం పౌలును పత్రిక యొక్క రచయితగా గుర్తిస్తుంది మరియు పత్రిక తిమోతి ద్వారా కూడా వ్రాయబడినది అని గుర్తిస్తుంది. ఇది ఫిలేమోను పత్రిక యొక్క ప్రథమ గ్రహీతగా చెబుతుంది మరియు పత్రికను గూర్చి సాక్ష్యమిచ్చే అనేకమందిని గూర్చి కూడా ప్రస్తావిస్తుంది: అప్ఫియ, అర్ఖిప్పు మరియు ఫిలేమోను భాగముగా ఉన్న స్థానిక సంఘము.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు,మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ను thirdmill.org నందు సందర్శించండి.

అతడు ఫిలేమోనుకు గొప్ప విన్నపము చేస్తున్నాడని మరియు సహాయము చేయుటకు ఫిలేమోనుకు కష్టముగా ఉంటుందని పౌలుకు తెలుసు. కాబట్టి, ఫిలేమోను మరియు ఒనేసిము మధ్యనున్న విషయము రహస్యముగా ఉండాలని ఆశించక, ఒనేసిము తరుపున వాదించడానికి తనకు సాక్ష్యముగా ఉండుటకు ఫిలేమోను ఇంటివారిని మరియు సంఘమును పౌలు ఆహ్వానించాడు. అనేకమంది తోటి విశ్వాసుల యొక్క శ్రద్ధగల నేత్రములు ఒనేసిము యెడల దయను కనుపరచుటకు ఫిలేమోనును మరింత పురికొల్పుతాయని అతడు ఆశించాడు. అభివందనం క్లుప్త ఆశీర్వాదము రూపములో ప్రామాణికమైన శుభవచనముతో ముగుస్తుంది.

## కృతజ్ఞత (ఫిలేమోను 4-7)

అభివందనం తరువాత, 4-7 వచనములలో ఫిలేమోనుకు పౌలు తెలిపిన కృతజ్ఞతను మనం చూస్తాము. పౌలు సాధారణంగా తన పత్రికలో కృతజ్ఞతను తెలుపు భాగమును చేర్చుతాడు. ఈ పత్రికలోని కృతజ్ఞత భాగములో, పౌలు ప్రధానంగా సంఘము యెడల ఫిలేమోనుకు ఉన్న ప్రేమను గూర్చి మాట్లాడుతూ, కొలస్సీ పట్టణములోని తన తోటి విశ్వాసులను ఫిలేమోను ఆశీర్వదించిన విధమునుబట్టి ప్రభువుకు కృతజ్ఞతలు తెలిపాడు. ఫిలేమోను 5-7లో ఈ మాటలతో పౌలు ఫిలేమోనును ప్రశంసించాడు:

> నీ ప్రేమనుగూర్చియు ... సమస్త పరిశుద్ధులయెడలను నీకు కలిగియున్న విశ్వాసమును గూర్చియు నేను విని ... పరిశుద్ధుల హృదయములు నీ మూలముగా విశ్రాంతి పొందినందున నీ ప్రేమనుబట్టి నాకు విశేషమైన ఆనందమును ఆదరణయు కలిగెను (ఫిలేమోను 5-7).

ఫిలేమోను చేసినదానిని గూర్చి పౌలు చెప్పలేదుగాని, పరిశుద్ధులకు విశ్రాంతి కలుగుచున్నది అని మాత్రం చెప్పాడు. బహుశా ఫిలేమోను వారికి ఆర్థిక ఉపశమనమును కలిగించి యుండవచ్చు, లేదా వారి కొరకు సేవ చేసియుండవచ్చు లేదా వారికి వేరే ప్రయోజనకరమైన కార్యము చేసియుండవచ్చు. ఏదేమైనా, ఫిలేమోను చేసిన ప్రతి పనిని మంచిగా సద్బుద్ధితో చేశాడు. మరియు ఒనేసిము సంఘములో సభ్యుడుగా ఉన్నాడు గనుక అదే విధమైన ప్రేమను చూపించుమని పౌలు ఫిలేమోనును కోరాడు. ఫిలేమోను మరియు ఒనేసిము మధ్య జరిగిన పరిస్థితి వెలుగులో కొలస్సీ 3:12-14లో పౌలు చేసిన బోధను పరిగణించండి. పౌలు ఇలా వ్రాశాడు:

> కాగా, దేవునిచేత ఏర్పరచబడినవారును పరిశుద్ధులును ప్రియులునైనవారికి తగినట్లు, మీరు జాలిగల మనస్సును, దయాళుత్వమును, వినయమును, సాత్వికమును, దీర్ఘశాంతమును ధరించుకొనుడి. ఎవడైనను తనకు హానిచేసెనని

> యొకడనుకొనిన యెడల ఒకని నొకడు సహించుచు ఒకని నొకడు క్షమించుడి, ప్రభువు మిమ్మును క్షమించినలాగున మీరును క్షమించుడి. వీటన్నిటిపైన పరిపూర్ణతకు అనుబంధమైన ప్రేమను ధరించుకొనుడి (కొలస్సయులకు 3:12-14).

కొలస్సీ పట్టణములో ఉన్న సంఘమునకు తాను వ్రాసిన పత్రికలో, దేవుడు విశ్వాసులందరినీ ప్రేమించుచున్నాడు మరియు విశ్వాసులందరినీ క్షమిస్తాడు అని గుర్తించుకోమని ఫిలేమోనుతో సహా సంఘమంతటికి పౌలు పిలుపునిచ్చాడు. ఒకనియెడలనొకడు అదే విధమైన ప్రేమను ప్రతిబింబించాలని, తప్పు జరిగినప్పుడు ఒకని నొకడు క్షమించుకోవాలని, హాని కలిగినప్పుడు ప్రతిఫలం కోరుకోకుండా సహించాలని అతడు వారిని ప్రోత్సహించాడు.

> క్షమాపణ అనునది దేవుడు నరులను, ముఖ్యముగా విశ్వాసులను అడుగు అత్యంత కఠినమైన పని అయ్యున్నది. ఆయన మిమ్మును ప్రేమించిన విధముగా మీరు ప్రేమిస్తారు కాబట్టి, ఆయన మిమ్మును క్షమించిన విధముగా మీరు క్షమిస్తారు కాబట్టి, దేవుని ప్రేమను అనువర్తించుట, మిమ్మును గాయపరచిన ఇతరులను మీరు క్షమించునట్లు చేయుటకు ఆధారము అయ్యున్నది. ఆయన మిమ్మును పంపిన విధముగా మీరు పంపబడియున్నారు. ఇవన్నీ సామాన్య బైబిలు అంశములు అయ్యున్నవి. కాబట్టి, మిమ్మును క్షమించుట ద్వారా ప్రభువైన యేసు చేసిన కార్యమునకు అనుగుణంగా, మీరు కృపను మరియు కనికరమును ఇతరులకు కూడా పంచుతారు.
>
> — డా. రమేష్ రిచర్డ్

ఫిలేమోను మరియు ఒనేసిమునకు ఈ సామాన్య బోధనను అనువర్తించుటను చూచుట అంత కష్టమైన పని కాదు. ఒనేసిము ఫిలేమోనుకు అన్యాయం చేశాడు, ఇది నిజమే అని పౌలు ధృవీకరించినట్లు మనము చూస్తాము. అయినను, ఇతర విశ్వాసుల మీద చూపించిన అదే విధమైన ప్రేమను ఒనేసిము మీద కూడా చూపించుట కొనసాగించమని అతడు ఫిలేమోనును కోరాడు. అన్యాయముగా బాధించబడినప్పటికీ సహనముతో ఉండమని మరియు శిక్షించుటకు బదులుగా ఒనేసిమును క్షమించమని అతడు ఫిలేమోనును కోరాడు. ఫిలేమోను ప్రేమను ఉద్ఘాటించుట వలన, తన ప్రవర్తనను కొనసాగించమని, మరియు ఒనేసిము పక్షమున కోపముతోకాక ప్రేమతో వ్యవహరించమని పౌలు అతనిని పురికొల్పాడు.

## విన్నపము (ఫిలేమోను 8-21)

కృతజ్ఞత భాగము తరువాత, 8-21 వచనములలో పౌలు తన విన్నపమును ప్రస్తుతించాడు. విన్నపము పత్రిక యొక్క ప్రధాన ఉద్దేశ్యమును సూచిస్తుంది, అది ఒనేసిము పక్షమున ఫిలేమోనుతో వాదించుట అయ్యున్నది. విన్నపమును కొంచెము లోతుగా పరిశీలిద్దాము, ఆరు భాగాలుగా దానిని విభాగిద్దాము: మొదటిగా, 8-10 వచనములలో ఒక న్యాయవాదిగా పౌలు వ్యవహరించిన పాత్రను గూర్చిన వివరణ; రెండవదిగా, 11-13 వచనములలో నివేదకునిగా ఒనేసిము యొక్క పాత్రను గూర్చిన వివరణ; మూడవదిగా, 14వ వచనములో యజమానునిగా ఫిలేమోనును గూర్చిన వివరణ; నాల్గవదిగా, 15-16 వచనములలో విశ్వము యొక్క దైవకృత పాలకునిగా దేవుని యొక్క పాత్రను గూర్చిన వివరణ; ఐదవదిగా, 17-20 వచనములలో పౌలు యొక్క రెండింతల విన్నపము; మరియు ఆరవదిగా, 21వ వచనములో, విన్నపము మంజూరు చేయబడుతుందనే పౌలు యొక్క నిశ్చయ ప్రకటన. ఒక న్యాయవాదిగా తన పాత్రను గూర్చి పౌలు ఇచ్చిన వివరణను చూస్తూ ఆరంభిద్దాము.

### న్యాయవాదిగా పౌలు (ఫిలేమోను 8-10)

ఫిలేమోను 8-10లోని  పౌలు మాటలను వినండి:

> కావున యుక్తమైనదానిని గూర్చి నీ కాజ్ఞాపించుటకు క్రీస్తునందు నాకు బహు ధైర్యము కలిగియున్నను, వృద్ధుడను ఇప్పుడు క్రీస్తుయేసు ఖైదీనైయున్న పౌలను నేను ప్రేమనుబట్టి వేడుకొనుట మరి మంచిదనుకొని, నా బంధకములలో నేను కనిన నా కుమారుడగు ఒనేసిము కోసరము నిన్ను వేడుకొనుచున్నాను (ఫిలేమోను 8-10).

పౌలు క్రీస్తు యొక్క అపొస్తలుడు గనుక, యుక్తమైనదానిని గూర్చి ఫిలేమోనుకు ఆజ్ఞాపించు అధికారమును పౌలు కలిగియున్నాడు. పరిస్థితి యొక్క సంక్లిష్టతలను అర్థము చేసుకొనుట ద్వారా, ఫిలేమోను యొక్క దయ మరియు సహానుభూతిని పొందు విధముగా పౌలు ఫిలేమోనుకు వ్రాశాడు.  ఈ వాక్యభాగములో పౌలు ఒక బలహీనుడిగా, సహాయము కోరుచున్న ఒక పెద్దగా మాట్లాడాడు.

మరియు ఇతర పత్రికలలోని అతని రచనా శైలితో పరిచయం ఉన్నవారికి ఇది కొంచెం అసాధారణమైనదిగా అనిపించవచ్చు. పైగా, ప్రజలు తన అధికారమును గౌరవించి తన బోధకు లోబడి ఉండాలని పౌలు సాధారణంగా ఆశించాడు. అతడు కేవలం ఫిలేమోనుతో చాతుర్యముగా వ్యవహరించుటకు ప్రయత్నించుచున్నాడా? కాదు. ఇది, ఇతర పత్రికలలో మనం సాధారణంగా చూడని పౌలు యొక్క మరొక లక్షణమై ఉంది. 2 కొరింథీయులకు 10:10లో పౌలు యొక్క ఈ మరొక లక్షణమును గూర్చి అతని విమర్శకులు మాట్లాడిన విధానమును చూడండి:

> అతని పత్రికలు ఘనమైనవియు బలీయమైనవియు నైయున్నవి గాని అతడు శరీరరూపమునకు బలహీనుడు, అతని ప్రసంగము కొరగానిదని యొకడు అనును (2 కొరింథీయులకు 10:10).

పౌలు వ్యక్తిగతంగా విధేయతగా నిరహంకారముగా ఉన్ననూ తన పత్రికలలో తన్నుతాను బలవంతునిగా చూపించుకున్నందుకు అతని విమర్శకులు అతనిపై దాడిచేశారు. వ్యక్తిగతముగా, పౌలు సమాధానముగలవాడుగా ఉన్నాడు. మరియు ఇది మనలను ఆశ్చర్యపరచకూడదు. పౌలు క్రీస్తువలె ఉండుటకు ప్రయత్నించాడు, అతనికి ఎప్పుడు విధేయతగా ఉండాలో ఎప్పుడు బలవంతునిగా ఉండాలో కూడా తెలుసు. ఫిలిప్పీయులకు 2:5-8లో పౌలు బోధను గమనించండి:

> క్రీస్తుయేసునకు కలిగిన యీ మనస్సు మీరును కలిగియుండుడి. … దాసుని స్వరూపమును ధరించుకొని, తన్ను తానే రిక్తునిగా చేసికొనెను … మరణము పొందునంతగా, అనగా సిలువమరణము పొందునంతగా విధేయత చూపినవాడై, తన్నుతాను తగ్గించుకొనెను (ఫిలిప్పీయులకు 2:5-8).

యేసుక్రీస్తు, నరవతారియైన దేవుడు, బలమైన బోధకునిగా ఉన్నాడు. అయితే సాధరణ సృష్టములు ఆయనను నీచమైన శిక్షకు గురిచేయునంతగా కూడా ఆయన తన్నుతాను తగ్గించుకొన్నాడు. కొన్నిసార్లు బలమైన ఉనికి కలిగియుంటు, మరికొన్నిసార్లు ఇతరులకు అవసరమైన విధంగాను, సౌమ్యంగా ఉంటూ ఆయన యొక్క అపొస్తలుడు ఆయనను పోలి నడుచుకొనుట సమంజసమే.

వేషధారణతో కూడిన నమ్రతతో పౌలు ఫిలేమోనుతో చాతుర్యముగా వ్యవహరించాడు అని ఆలోచించుటకు ఎలాంటి కారణము లేదు. అతడు ఒక అపొస్తలుడు. ఒకవేళ అవసరమైతే, అతడు ఫిలేమోనును విధేయత చూపమని ఆదేశించియుండవచ్చు. అతడు అలా చేసి ఉంటే, ఫిలేమోను బహుశా దానికి కట్టుబడి ఉండేవాడు. కానీ, ఈ పరిస్థితికి ఫిలేమోను బలవంతముగాగాక, నిజమైన క్రైస్తవ ప్రేమతో స్పందించాలని పౌలు ఆశించాడు. కాబట్టి, అతడు ఫిలేమోను హృదయముతో సూటిగా మాట్లాడాడు. చెరసాలలో ఉన్న పెద్దమనిషి యెడల మరియు అతనికి పరిచర్య చేసి, నూతనముగా క్రీస్తును అంగీకరించిన సహోదరునిపట్ల కనికరము చూపుమని పౌలు ఫిలేమోనును కోరాడు. ఈ దృక్కోణం నుండే పౌలు ఒనేసిము పక్షమున న్యాయవాదిగా పరిచయం చేయబడ్డాడు.

## నివేదకునిగా ఒనేసిము (ఫిలేమోను 11-13)

ఒనేసిముకు న్యాయవాదిగా తన్నుతాను పరిచయం చేసుకొనిన తరువాత, 11-13 వచనములలో పౌలు నివేదకుడైన ఒనేసిమును గూర్చి మాట్లాడాడు. ఒనేసిముతో తన సంబంధమును మరియు ఆ సంబంధము ఫిలేమోను యొద్దకు ఒనేసిము యొక్క విన్నపమును తీసుకొనివచ్చునట్లు పురికొల్పిన

విధానమును గూర్చి పౌలు మరింత వివరముగా వర్ణించాడు. ఫిలేమోను 11-13లో, పౌలు ఈ మాటలు వ్రాశాడు:

> అతడు మునుపు నీకు నిష్ప్రయోజనమైనవాడే గాని, యిప్పుడు నీకును నాకును ప్రయోజనకరమైనవాడాయెను...నేను సువార్తకొరకు బంధకములో ఉండగా నీకు ప్రతిగా అతడు నాకు పరిచారముచేయు నిమిత్తము నాయొద్ద అతని నుంచుకొనవలెనని యుంటిని (ఫిలేమోను 11-13).

ఇక్కడ పౌలు వివరించిన ఒనేసిము, మధ్యవర్తిత్వమును గూర్చి అడుగుటకు ఆరంభములో అతని యొద్దకు వచ్చిన వ్యక్తికంటే భిన్నమైన వానిగా ఉన్నాడు. ఫిలేమోను ఇంటిలో ఒనేసిము నిష్ప్రయోజనమైన దాసుడుగా నిర్ధారించబడినాడు, కాని తరువాత అతడు క్రీస్తును అంగీకరించాడు. అతడు తన పాపములను ఒప్పుకొని, తన మార్గములను సరిచేసుకున్నాడు. చెరసాలలో పౌలు పట్ల విశేషమైన శ్రద్ధను చూపుతూ అతడు తన సద్బుద్ధిని కనుపరచుకున్నాడు. మరియు ఫిలేమోను ఒక ప్రేమగల క్రైస్తవుడు అని పౌలు తెలుసుకున్నాడు కాబట్టి, ఒనేసిము క్రీస్తును అంగీకరించాడు అని తెలుసుకొని ఫిలేమోను సంతోషిస్తాడు అని పౌలు నమ్మాడు. మరియు తనకు విరోధముగా పాపము చేసిన మరొక క్రైస్తవుని క్షమించు విధముగానే ఫిలేమోను అతని పాపమును క్షమిస్తాడు అని పౌలు ఆశించాడు.

ఒనేసిములోని ఈ మార్పును ఉద్ఘాటిస్తూ ఫిలేమోను 11-13లో పౌలు ఈ పదకేళిని ఉపయోగించాడు. ప్రత్యేకముగా, *క్రేష్టోస్* ((χρηστος) అను గ్రీకు పదమును అతడు ఉపయోగించాడు, అనగా "ఉపయోగకరముగా ఉండుట" అని అర్థము, మరియు ఈ పదము *క్రీష్టోస్* (χριστος) అనే పదమును పోలి ఉంటుంది, దీని అర్థం "క్రీస్తు." ఒనేసిము మునుపు "నిష్ప్రయోజనకరము"గా ఉండెను అని పౌలు ఒప్పుకున్నాడు, మరియు దానికి ఈ పదమును ఉపయోగించాడు *అక్రెస్టోస్* (ἄχρηστος), దీనిలో గ్రీకు ఉపసర్గయైన *"a"* చేర్చబడింది, అనగా "కాదు," మరియు *"క్రెష్టోస్"* అనగా "ప్రయోజనకరము" అని అర్థం. దీనికి భిన్నముగా, *యుక్రీష్టోస్* (εὔχρηστος) అను పదమును ఉపయోగిస్తూ ఒనేసిము "ప్రయోజనకరము"గా మారాడని పౌలు వర్ణించాడు. ఉద్ఘాటన కొరకు అతడు "మంచిది" లేక "ఉపయోగకరమైనది" అను అర్థమునిచ్చు *eu* అను గ్రీకు ఉపసర్గను అతడు చేర్చాడు. మరియు పదకేళి ఈ విధంగా ఉంది: ఒనేసిము "క్రీస్తు లేనివాడిగా" లేదా *అక్రీష్టోస్* గా ఉన్నప్పుడు *అక్రెష్టోస్* లేదా "నిష్ప్రయోజనకరమైనవాడు"గా ఉన్నాడు. అయితే అతడు *క్రీష్టోస్* ను తన ప్రభువుగా కలిగియున్నప్పుడు *యుక్రెష్టోస్* లేదా " బహు ప్రయోజనకరమైనవానిగా" మారిపోయాడు.

ఒనేసిము అప్పటికే తన అతిక్రమణలకు నష్టపరిహారం చెల్లించుట ఆరంభించిన విధానములను కూడా పౌలు ఉద్ఘాటించాడు. పౌలు వ్రాసినట్లుగా, పౌలుకు పరిచర్య చేయు విషయంలో ఒనేసిము ఫిలేమోను యొక్క స్థానమును పొందాడు. ప్రాచీన ప్రపంచంలో ఒక యజమానుడు తన బానిసను మరొక వ్యక్తికి అప్పుగా

ఇవ్వడం అనేదు సాధారణమైనదిగా ఉంది. అప్పు ఇచ్చే సమయంలో బానిస చేసిన ఏదైనా పనిని యజమానుడు కోల్పోయినప్పుడు, మరియు బానిస అప్పుగా వెళ్లిన స్నేహితుడు ప్రయోజనం పొందినప్పుడు, ఆ క్రియ ఒక విధముగా బహుమానముగా పరిగణించబడింది. ఫలితంగా, ఒనేసిము ద్వారా ఫిలేమోను పౌలుకు పరిచర్య చేస్తూ వచ్చాడు. ఇందునుబట్టి, ఒనేసిము తనకు మాత్రమే కాకుండా, ఫిలేమోనుకు కూడా ప్రయోజనకరమైనవాడుగా మారాడు అని పౌలు చెప్పాడు. కాబట్టి, ఒనేసిము యెడల కనికరము చూపుటకు ఫిలేమోనుకు మరిన్ని కారణములు ఉన్నాయి.

చివరిగా ఈ భాగములో, అతడు ఒనేసిమును తిరిగి ఫిలేమోను యొద్దకు పంపించాడని, బహుశా ఫిలేమోనుకు వ్రాసిన పత్రికను తీసుకొని, తుకికు బృందముతో కలిసి ప్రయాణము చేశాడని కూడా పౌలు నివేదించాడు. ఫిలేమోను 12లో పౌలు దీనిని నివేదిస్తూ ఇలా వ్రాశాడు:

> ... అతనిని నీయొద్దకు తిరిగి పంపియున్నాను (ఫిలేమోను 12).

అతడు తనతో రాజీపడతాడు మరియు బహుశా తాను విడుదల చేయబడతాడు అనే ఆశతో ఫిలేమోను దయను కోరుటకు ఒనేసిము కొలస్సీ పట్టణముకు తిరిగి వెళ్తున్నాడు. ఒనేసిము తప్పించుకొని పారిపోయిన వ్యక్తి కాదు. అతడు పౌలులో ఒక న్యాయవాదిని కనుగొన్నాడు, మరియు తన యజమానుడైన ఫిలేమోనును కలుసుకొనుటకు అతడు తిరిగివెళ్లుచున్నాడు.

## యజమానునిగా ఫిలేమోను (ఫిలేమోను 14)

ఒక న్యాయవాదిగా తన పాత్రను గూర్చి మరియు ఒక నివేదకునిగా ఒనేసిము పాత్రను గూర్చి వివరించిన తరువాత, 14వ వచనములో ఒక యజమానునిగా ఫిలేమోను యొక్క పాత్రను గూర్చి పౌలు వివరించాడు. ఇక్కడ, ఒనేసిము మీద ఫిలేమోనుకు ఉన్న చట్టపరమైన అధికారమును పౌలు గుర్తించాడు. ఫిలేమోనుకు ఆజ్ఞాపించుటకు బదులుగా విన్నవించుకొనుట వెనుక అతడు కలిగియుండిన హేతువును కూడా అతడు బయలుపరచాడు. ఫిలేమోను 14లో పౌలు ఈ మాటలు వ్రాశాడు:

> నీ ఉపకారము బలవంతముచేతనైనట్టు కాక స్వేచ్ఛాపూర్వకమైనదిగా ఉండవలెనని, నీ సమ్మతిలేక యేమియు చేయుటకు నాకిష్టములేదు (ఫిలేమోను 14).

ఉపకారము చేయుట ఫిలేమోను స్వయంగా యెంచుకోవాలని పౌలు ఆశించాడు. గనుక అతని నివేదన ఒక అపొస్తలత్వ ఆజ్ఞగా కాకుండా ఒక విన్నపముగా వచ్చింది అని స్పష్టం చేశాడు. ఈ విధముగా ఫిలేమోనుకు వ్రాయుట వెనుక పౌలు కలిగియుండిన హేతువులన్నిటిని మనము ఖచ్చితముగా తెలుసుకోలేము. సరైన ఉద్దేశముతో సరైన పని చేయుట ద్వారా తన స్నేహితుడు పరలోక బహుమానము పొందాలని అతడు ఆశించాడు. మరియు ఇద్దరి మనుషుల మధ్య ఈ స్వేచ్ఛాపూరితమైన సయోధ్య క్రీస్తులో



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు,మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ను thirdmill.org నందు సందర్శించండి.

ఉన్న వారి సహోదర ప్రేమను మరింత బలపరచాలని కూడా అతడు ఆలోచించాడు. పౌలు ఫిలేమోనుకు గౌరవమును చూపి అతనికి కొంచెం అవకాశం ఇవ్వాలని ఆశించాడు అను విషయము కూడా స్పష్టముగా ఉన్నది. అప్పుడు, ఫిలేమోను ఒనేసిమును సరిగా అంగీకరించినట్లయితే, అది పౌలుకు మరియు సంఘముకు గొప్ప ప్రోత్సాహమును కలిగిస్తుంది. ఫిలేమోను 7-9లో పౌలు యొక్క వాదన ఇదే, అక్కడ పౌలు ఈ విధముగా వ్రాశాడు:

> సహోదరుడా, పరిశుద్ధుల హృదయములు నీ మూలముగా విశ్రాంతి పొందినందున నీ ప్రేమనుబట్టి నాకు విశేషమైన ఆనందమును ఆదరణయు కలిగెను. కావున యుక్తమైనదానినిగూర్చి నీ కాజ్ఞాపించుటకు క్రీస్తునందు నాకు బహు ధైర్యము కలిగియున్నను... ప్రేమనుబట్టి వేడుకొనుట మరి మంచిదను కొని (ఫిలేమోను 7-9).

ముఖ్యముగా, ఫిలేమోను యొక్క ప్రేమ మరియు సంఘము పట్ల అతడు మునుపు చూపిన నమ్మకత్వము పస్తుత పరిస్థితులలో కూడా ఫిలేమోను ఒనేసిము పట్ల ప్రేమగా మరియు నమ్మకముగా వ్యవహరిస్తాడు అని పౌలు నమ్మునట్లు చేసింది.

> అతడు ఫిలేమోనుకు వ్రాసినప్పుడు, ఒనేసిమును గూర్చి ఒక భిన్నమైన రీతిలో ఆలోచించు విధముగా ఫిలేమోనును పురికొల్పుటకు పౌలు ప్రయత్నించుచున్నాడు. అతనికి అట్టి ఆత్మీయ అధికారము ఉన్నదని పౌలు ఊహించుచున్నప్పటికీ, ఒనేసిమును విడిచిపెట్టమని మాత్రమే అతడు ఫిలేమోనును ఆజ్ఞాపించుట లేదు ... ఒనేసిమును, అతడు చెందిన శ్రేణిలోని ప్రజలను చూచు విధముగా చూడక, యేసు క్రీస్తునందు ఒక సహోదరునిగా, యేసు క్రీస్తునందు నిజమైన ఆత్మీయ సమఉజ్జీగా చూడమని అతడు ఫిలేమోనును ప్రోత్సహించుచున్నాడు, ఎందుకంటే దేవుడు స్థాపించిన నూతన సృష్టిని, లోకములో తన మెస్సీయ మరియు రక్షకునిగా దేవుని నూతన పరిపాలన యొక్క వ్యక్తీకరణను పౌలు ఈ విధముగానే చూడగలడు. కాబట్టి, ఒక సరిక్రొత్త వాస్తవికతలోనికి ప్రవేశించి, మనము యేసు క్రీస్తునందు ఉన్నప్పుడు దేవుడు మన జీవితముల కొరకు స్థాపించిన నూతన వాస్తవికతను ప్రతిబింబించు విధముగా ఒనేసిముతోను, ఇతరులతో సంబంధము కలిగియుండమని తెలుపుతూ అతడు ఫిలేమోనుకు మానసికముగా మరియు ఆత్మీయముగా సహాయము చేయదలచాడు.
>
> — డా. స్టీవ్ బ్లేక్ మోర్



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు,మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ను thirdmill.org నందు సందర్శించండి.

పౌలు వివిధ కారణములనుబట్టి ఈ మార్గమును ఎంచుకొనియుండవచ్చు. ఖచ్చితముగా, రోమా సమాజములో ఫిలేమోను యొక్క చట్టపరమైన హక్కులను అతడు ఉద్ఘాటించాడు, కాని ప్రేమ మరియు కరుణ అను క్రైస్తవ నైతికతను కూడా అతడు ఉద్ఘాటించాడు. ఒనేసిమును కఠినమైన రీతులలో క్రమశిక్షణలో పెట్టుటకు ఫిలేమోను నిర్ణయించుకొనియుండవచ్చు, లేక క్రీస్తు కొరకు, మరియు తన స్నేహితుడైన అపొస్తలుడైన పౌలు కొరకు అతనికి క్షమాపణను కూడా చూపియుండవచ్చు. నిర్ణయము అతనిదే. అవును, దేనిని నిర్ణయించుకోవాలో పౌలు చాలా స్పష్టముగా తెలియజేశాడు.

## పాలకునిగా దేవుడు (ఫిలేమోను 15, 16)

ఒకరికొకరు సంబంధము కలిగియున్న వివిధ వ్యక్తులను గూర్చి చెప్పిన తరువాత, 15 మరియు 16 వచనములలో ఇట్టి పరిస్థితులలో పాలకునిగా దేవుని యొక్క పాత్రను గూర్చి పౌలు ఫిలేమోనుకు జ్ఞాపకం చేశాడు. ఈ భాగములో, ఫిలేమోను ఆ విన్నపమును అంగీకరించినట్లయితే, ఒనేసిము చేసిన పాపములో దేవుడు మంచిని తీసుకువస్తాడను విషయము మీద అతడు దృష్టిపెట్టాడు. ఫిలేమోను 15-16లో ఫిలేమోనుకు ఈ ప్రోత్సాహకరమైన మాటలను వ్రాస్తూ, దేవుని యొక్క దైవకృత హస్తమును పౌలు సూచించాడు:

> అతడికమీదట [ఒనేసిము] దాసుడుగా ఉండక దాసునికంటె ఎక్కువవాడుగాను, ప్రియ సహోదరుడుగాను, విశేషముగా నాకును, శరీరవిషయమును ప్రభువు విషయమును మరి విశేషముగా నీకును, ప్రియ సహోదరుడుగాను నీయొద్ద ఎల్లప్పుడు ఉండుటకే కాబోలు అతడు కొద్దికాలము నిన్ను ఎడబాసి యుండెన (ఫిలేమోను 15-16).

ఇతర పత్రికలలో పౌలు బోధించినట్లు, దేవుడు ఈ లోకములో సమస్తమును నియంత్రించుచున్నాడు. మరియు ఆయన యొక్క మంచి ఉద్దేశ్యము నెరవేర్చబడు నిమిత్తము కీడును ఆయన అనుమతిస్తాడు. ఈ సందర్భములో, పౌలు యొక్క మధ్యవర్తిత్వమును వెదకు నిమిత్తము దేవుడు ఒనేసిము మరియు ఫిలేమోను మధ్య విబేధము కలిగించాడని పౌలు చెప్పాడు. మరియు పౌలు పరిచర్య ద్వారా, ఒనేసిమును క్రీస్తులోకి నడిపించుటకు మరియు ప్రభువునందు ఫిలేమోనుతో సమానునిగా సమాధానపడుటకు ప్రభువు దానిని అనుమతించాడు.

క్రీస్తు అనుచరులందరు చేయవలసిన ఒక పనిని చేయమని పౌలు ఫిలేమోనును అడిగాడు. ఒకనిమిషమాగి ఒనేసిముతో తన వివాదమును దేవుని ప్రణాళిక యొక్క దృష్టికోణము నుండి చూడమని పౌలు అతనిని ప్రోత్సహించాడు. అవును, ఫిలేమోను కోపముతో ఉన్నాడు, మరియు కోపముతో ఉండే హక్కు అతనికి ఉంది. అయితే ఒనేసిముతో అతని సమస్యలు దేవుని నియంత్రణకు వెలుపల ఉన్నవి కావు. రోమా.

8:28లో పౌలు యొక్క అత్యంత సుపరిచితమైన మాటలు మనకు జ్ఞాపకము చేయుచున్నట్లు, ఆయనను ప్రేమించువారి కొరకు దేవుడు సమస్తమును సమకూర్చి మేలు కలిగించుట కొరకు చేస్తాడు. ఫిలేమోను పరిస్థితిలోని ప్రతికూలమైన విషయములు, ఫిలేమోను మరియు ఒనేసిము జీవితములో దేవుడు కలిగించబోవు ఆశీర్వాదముల ఎదుట ఎనదగినవి కావు.  ఫిలేమోను ఒక నమ్మకమైన క్రైస్తవుడు. నశించిన ఒక ఆత్మను రక్షించుట కొరకు ఒనేసిముతో తన వివాదమును దేవుడు అనుమతించాడు అని ఫిలేమోను గ్రహించినప్పుడు అతని కోపము ఆనందముగా మారిపోతుంది అని పౌలు నమ్మాడు.

## రెండింతల విన్నపము (ఫిలేమోను 17-20)

మధ్యవర్తిత్వములో పాలుపొందిన వారినందరిని పరిచయం చేసిన తరువాత, 17-20 వచనములలో పౌలు చివరిగా తన విన్నపమును తెలియజేశాడు. ప్రత్యేకముగా, ఒనేసిమును క్షమించమని అతడు ఫిలేమోనును కోరాడు. తన బానిస నుండి అతడు పరిహారమును లేక ధనమును ఏమైనా ఆశించిన యెడల, ఒనేసిముకు బదులుగా తాను దానిని చెల్లిస్తాను అని కూడా అతడు చెప్పాడు. ఫిలేమోను 17-18లో పౌలు యొక్క రెండింతల నివేదన సంగ్రహించబడింది:

> నన్ను చేర్చుకొన్నట్టు అతనిని చేర్చుకొనుము. అతడు నీకు ఏ నష్టమైనను కలుగజేసిన యెడలను, నీకు ఏమైన ఋణమున్న యెడలను, అది నా లెక్కలో చేర్చుము (ఫిలేమోను 17-18).

ఇక్కడ పౌలు చేసిన పనిని గమనించండి: ఫిలేమోను దయ స్వయంగా పౌలుకు అవసరం అన్నట్లుగా వ్యక్తిగతముగా తనకు సహాయము చేయమని అతడు ఫిలేమోనును కోరాడు. ఒనేసిము ఫిలేమోనుతో సమాధానపడుటకు అర్హుడు అని అతడు వాదించలేదు. భిన్నముగా, ఒనేసిము శిక్షకు పాత్రుడు అని అతడు చెప్పాడు. అయితే ఒనేసిముకు షరతులులేని కనికరమును చూపమని కూడా పౌలు ఫిలేమోనును అడగలేదు. అలంకరరూపకంగా మాట్లాడితే, పౌలు ఒనేసిము పక్షమున వాదించేవాడిగా అతని ప్రక్కన నిలువబడి అతని యెడల దయచూపించమని ఫిలేమోనును కోరలేదు. బదులుగా, అతని తండ్రిగా మరియు రక్షకునిగా ఒనేసిము యెదుట నిలువబడి, ఫిలేమోను నుండి అతనిని తప్పిస్తూ, పౌలును బట్టి ఫిలేమోను దయ చూపించుటకు కొన్ని కారణములను ఇచ్చాడు. ఫిలేమోను 20లో పౌలు తన విన్నపమును ముగించిన విధానమును వినండి:

> అవును సహోదరుడా, ప్రభువునందు నీవలన నాకు ఆనందము కలుగనిమ్ము, క్రీస్తునందు నా హృదయమునకు విశ్రాంతి కలుగజేయుము (ఫిలేమోను 20).



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు,మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ను thirdmill.org నందు సందర్శించండి.

ఆత్మీయ తండ్రియైన పౌలు, అతడు తన పూర్ణ హృదయముతో ప్రేమించిన ఒనేసిముకు కనికరము చూపునంతగా ఫిలేమోను తనను గౌరవిస్తాడు అని పౌలు ఆశించాడు. కాబట్టి, ఈ విన్నపములో, ఒనేసిముకు దయను చూపుట ద్వారా తనకు పరిచారము చేయమని క్రీస్తునందు తన సహోదరుడైన ఫిలేమోనును పౌలు కోరాడు.

మరియు ఇక్కడ పౌలు యొక్క భాషను గమనించండి. మొదటిగా, తనకు ప్రయోజనమును చేకూర్చమని ఫిలేమోనును పౌలు కోరినప్పుడు, అతడు "ఒనినెమి" (ὀνίνημι) అను గ్రీకు క్రియా పదమును ఉపయోగించాడు. ఈ పదము ఒనేసిము అను పేరునకు కూడా ఆధారముగా ఉన్నదని మీరు గుర్తుచేసుకోవచ్చు. మునుపటి వలెనె, ఇది పదకేళి వలె ఉన్నది. ముఖ్యముగా, ఒనేసిము పౌలునకు ప్రయోజనమును చేకూర్చిన విధముగానే, ఒనేసిముకు దయను చూపుట ద్వారా తనకు "ప్రయోజనము"ను చేకూర్చమని పౌలు ఫిలేమోనును కోరాడు. రెండవదిగా, "విశ్రాంతి" అను పదమును పౌలు పునరుద్ఘాటించాడు. ఫిలేమోను 7లో, "పరిశుద్ధుల హృదయములకు విశ్రాంతి కలిగించినందుకు" పౌలు ఫిలేమోనును ప్రశంసించాడు. ఇక్కడ, ఇతరుల అవసరతలను గూర్చి ఆలోచించు క్రీస్తు సేవకునిగా ఫిలేమోను యొక్క స్వభావమును పౌలు నివేదించాడు. కొలస్సీలో ఉన్నవారికి అతడు విశ్రాంతిని కలిగించిన విధముగానే, చెరసాలలో ఉన్న తనకు కూడా విశ్రాంతిని కలుగజేయమని పౌలు అతనిని ప్రోత్సహించాడు.

> "నా హృదయమునకు విశ్రాంతిని కలుగజేయుము" అని పౌలు అనుచున్నాడు, మరియు ఆత్మీయ నాయకుడు మరియు అనేక హృదయములకు విశ్రాంతిని కలిగించిన ఫిలేమోనును అతడు చూచుచుండగా ఇది ఎంతో ఆసక్తికరమైన అంశముగా ఉన్నది. మరియు ఫిలేమోను గ్రంథములో ఇక్కడ "హృదయము" అను మాట మూడవసారి ఉపయోగించబడుతుంది. మరియు ఇప్పుడు తన హృదయమునకు విశ్రాంతిని కలుగజేయమని పౌలు ఆజ్ఞాపించుచున్నాడు... కాబట్టి ఇది కీర్తనలు 23లో ఉన్న ఆ ఆలోచనను మరలా జ్ఞాపకము చేస్తుంది "యెహోవా నా కాపరి ... నా ప్రాణమునకు ఆయన సేదదీర్చుచున్నాడు." ఇది, ఒక కాపరిగా, బలమైన ఆత్మీయ నాయకునిగా ఫిలేమోను యొక్క పరిచర్యను బలమైన రీతిలో కనుపరుస్తుంది, మరియు కాపరిగా బోధించుట ఒక బాధ్యత అయ్యుండగా, వారికి బోధించుచుండగా క్రీస్తునందు పరిశుద్ధులకు విశ్రాంతి కలుగజేయుట, వారిని ప్రోత్సహించుట మరొక బాధ్యత అయ్యున్నది. కాబట్టి, ఫిలేమోనుకు పౌలు ఇచ్చిన ఈ ఆజ్ఞ అపొస్తలునిగా తనకు అవసరమైయున్న విశ్రాంతిని గూర్చి కూడా మాట్లాడుతుంది.
>
> — డా. పీట్ ఆల్విన్సన్

పౌలు విన్నపమును గూర్చిన వివరాలను గూర్చి పండితులు అనేక ప్రశ్నలను లేవనెత్తారు. ఒనేసిము చేసిన తప్పుకు ప్రతీకారము తీర్చుకోకుండా, ఒనేసిము యెడల కేవలము దయ మరియు కనికరము చూపించమని పౌలు ఫిలేమోనును కోరినట్లు కొందరు నమ్ముతారు. పౌలు ఫిలేమోనును అంతకు మించి అడుగుతున్నాడని, బహుశా ఒనేసిము యొక్క విడుదల, అనగా స్వేచ్ఛ కొరకు అడుగుచున్నాడని మరికొందరు నమ్ముతారు. ఫిలేమోను 15-16లో పౌలు వ్రాసిన మాటలలో స్వాతంత్ర్యము కొరకు ఈ ప్రకటన కనిపిస్తుంది, అక్కడ పౌలు ఇలా వ్రాశాడు:

> అతడికమీదట దాసుడుగా ఉండక దాసునికంటె ఎక్కువవాడుగాను, ప్రియ సహోదరుడుగాను, నీయొద్ద ఎల్లప్పుడు ఉండుటకే కాబోలు (ఫిలేమోను 15-16).

ఫిలేమోను ఒనేసిము బానిసగా ఉండకుండునట్లు అతనిని విడిచిపెట్టుమని పౌలు కోరినట్లు అర్థమిచ్చునట్లుగా ఈ వచనమును మనం చదువవచ్చు. ఇక్కడ "ఎల్లప్పుడు" అను సరిగా అనువదించబడు గ్రీకు పదమైన "*యియోనియాన్*" (αἰώνιον)ను పౌలు ఉపయోగించుచున్నాడు అని మనము గమనించినప్పుడు ఈ ఆలోచన బలపరచబడుతుంది. రోమా బానిసత్వం చాలావరకు శాశ్వతమైనదిగా ఉన్నప్పటికీ, క్రైస్తవ దృష్టికోణము నుండి, అది ఒక తాత్కాలిక యేర్పాటు అయ్యున్నది. కాబట్టి, ఒనేసిముతో తన అనుబంధము విషయములో ఒక నిత్య దృష్టికోణమును పరిగణలోనికి తీసుకోమని పౌలు ఫిలేమోనును ప్రోత్సహించుచుండవచ్చు. వాస్తవానికి ఒనేసిమును స్వతంత్రునిగా విడిచిపెట్టమని పౌలు ఫిలేమోనుకు పిలుపునిచ్చుచున్నాడు అని ఆలోచించునట్లు ఇది పురికొల్పుతుంది.

అదే సమయంలో, క్రైస్తవ విశ్వాసం యజమానులైన క్రైస్తవులందరూ తమ విశ్వాస బానిసలను విడిపించాలని కోరుతుంది అని పౌలు బోధించలేదు అను విషయమును గుర్తించుట చాలా ప్రాముఖ్యము. 1 కొరింథీయులకు 7:21లో బానిసత్వము కంటే స్వేచ్ఛ ఉత్తమమైనది అని అతడు బోధించాడు, కాని అతడు దాసత్వ విమోచనను ఎన్నడును ఉద్ఘాటించలేదు. క్రైస్తవ యజమానులు తమ క్రైస్తవ సేవకులను మరియు బానిసలను క్రీస్తునందు తమ సహోదరీ సహోదరులుగా పరిగణించాలి అని మాత్రమే అతడు ఉపదేశించాడు. ఇదే విధానములో, 1 తిమోతి 6:2లో పౌలు ఇచ్చిన ఉపదేశములను వినండి:

> విశ్వాసులైన యజమానులుగల దాసులు తమ యజమానులు సహోదరులని వారిని తృణీకరింపక, తమ సేవాఫలము పొందువారు విశ్వాసులును ప్రియులునై యున్నారని మరి యెక్కువగా వారికి సేవచేయవలెను (1 తిమోతి 6:2).

ఖచ్చితముగా మాట్లాడితే, బానిసత్వము అనునది చరిత్రయందంతటా ఘోరమైన వ్యవస్థగా ఉన్నది. కాబట్టి, పౌలు ఈ ఉపదేశములను వ్రాశాడు అను విషయము మనకు కొంత వింతగా అనిపించవచ్చు. చాలామంది ఆధునిక ప్రజలు బానిసత్వమును గూర్చి ఆలోచించునప్పుడు, మన మనస్సులు ఈ మధ్య

కాలములోని గృహ బానిసత్వము రకములతో ముడిపడియున్న ఘోరమైన హింసల మీదికి వెళ్లిపోతాయి. కుటుంబములో నలిగిపోయి, అమానుషమైనవాటికి గుర్రై, బలవంతముగా బానిసలుగా ఉన్నవారిని గూర్చి మనం ఆలోచిస్తాము. ఈ బానిసలు చాలాసార్లు మానభంగము చేయబడతారు, క్రూరముగా కొట్టబడతారు, బంధించబడతారు మరియు చంపబడతారు. మరియు మన అవమానము కొలది, ప్రాచీన బానిసత్వమును గూర్చి బైబిలు వివరించిన విధానములను ఆధారము చేసుకొని అనేకమంది క్రైస్తవులు ఇట్టి క్రూరత్వముగా సమర్థిస్తున్నారు. అయితే వారు విషాదకరముగా చాలా తప్పు చేస్తున్నారు. పౌలుగాని లేదా ఇతర బైబిలు రచయితలుగాని ఈ ఆచారములను ధృవీకరించలేదు. బదులుగా, కఠినమైన పదాలలో వారు వాటిని ఖండించారు.

> బానిసత్వము ఉనికిలో ఉండుటను దేవుడు మెచ్చుకొను ఒక వచనమును కూడా మీరు బైబిలు అంతటిలో కనుగొనలేరు. ఇది చాలా ప్రాముఖ్యమైయున్నది. అయితే దేవుడు మానవ సంస్కృతిలో తనను తాను బయలుపరచుకొనుచున్నాడు, మరియు విచారకరముగా, బానిసత్వము ఆరంభము నుండి నేటి వరకు మానవ సంస్కృతిలో భాగమైయున్నది, మరియు వాస్తవానికి, శాతమును బట్టిగాక, సంఖ్యను బట్టి పరిశీలిస్తే, చరిత్రలో మునుపెన్నడు లేనంతమంది బానిసలు నేడు భూమి మీద ఉన్నారు. రోమా సామ్రాజ్యములో ప్రతి ముగ్గురు వ్యక్తులలో ఒక వ్యక్తి బానిసగా నివసించిన క్రొత్త నిబంధనలో బానిసత్వము ఒక పెద్ద అంశముగా ఉండేది... తీవ్రమైన ఆర్థిక సమస్యలను ఎదుర్కొనిన ప్రజలకు ఏ విధమైన ప్రభుత్వ భద్రతలేని సంస్కృతిలో అప్పులతో వ్యవహరించుటకు ఇది ఒక మార్గముగా ఉండేది, కాబట్టి డబ్బు ఋణపడియున్నందు వలన అనేకమంది ప్రజలు బానిసలు అయ్యేవారు. ఇతరులు యుద్ధములో ఓడిపోవుట వలన బానిసలు అయ్యేవారు. కాబట్టి, ప్రజలు బానిసలగుటకు ఇవి రెండు ప్రధానమైన కారణములుగా ఉండేవి. పద్దెనిమిది, పంతొమ్మిది శతాబ్దములలో ఆఫ్రికా నుండి కొనిపోబడిన బానిసలలో మనము చూచు మరింత ఆధునికమైన బానిసల విధానము ఒక ప్రత్యేకమైన విధానముగా ఉన్నది. ఈ విధానములో వారు ఇంచుమించు అపహరణ చేయబడతారు, మరియు క్రొత్త నిబంధన దీనిని పూర్తిగా ఖండిస్తుంది.
>
> — డా. బ్రియాన్ డి. రసూల్

అయితే పౌలు యొక్క నేపథ్యములో, కనీసం చట్టపరంగానైనా బానిసత్వము లేక బానిసగా ఉండుట చాలా భిన్నముగా ఉండేది. అది చాలాసార్లు పరస్పరము ప్రయోజనకరముగా ఉండు ఆర్థిక యేర్పాటుగా

ఉండేది, ముఖ్యముగా యజమానుడు మరియు బానిస ఇరువురు క్రైస్తవులుగా ఉన్నప్పుడు. మరియు వాస్తవమేమిటంటే యజమానుడు మరియు బానిస ఇద్దరూ ఒకే ఇంటిలో నివసించారు మరియు ఒకరికొకరు సేవ చేసుకుంటూ, ఒకరినొకరు ప్రేమించుకున్నారు. వారు, అనేక ఉద్దేశాలు మరియు ప్రయోజనముల కొరకు, విస్తరించబడిన కుటుంబముగా నివసించేవారు. మరియు ఈ సంబంధాలు దైవభక్తిగల మరియు అన్ని పార్టీలకు ప్రయోజనకరమైన మార్గములలో నిర్వహించబడినవి గనుక, సామాజిక వ్యవస్థలను నాశనముచేయమని పౌలు సంఘముకు సూచించలేదు. బదులుగా, ఆధునిక లోకములో క్రైస్తవ యజమానులు మరియు ఉద్యోగులను గూర్చి మనము ఆలోచించు విధముగానే, ఒకరినొకరు క్రీస్తునందు సహోదరీ సహోదరులుగా పరిగణించుకొనమని అతడు వారికి బోధించాడు.

> బానిసలు మరియు యజమానులను గూర్చి పౌలు చేసిన బోధను మొదటిసారి పరిశీలన చేస్తే, నేడు మనకు అది అంత ఔచిత్యమైనది కాదు అనిపిస్తుంది, ఎందుకంటే మనము బానిసత్వమును మరియు యజమానులను తొలగించాలని ఆశపడతాము. అయితే బానిసలు మరియు యజమానులను పౌలు కలిగియుండమని పిలుపునిచ్చు కొన్ని ప్రవర్తనలు మరియు వైఖరులు సువార్తకు ఎదురైయ్యే అవరోధములను తొలగించుటకు ఉద్దేశించబడినవి అని మనము అర్థము చేసుకొనునప్పుడు మరియు గ్రీకో-రోమన్ లోకములో ఉన్న బానిసత్వమును మనము అర్థము చేసుకొనునప్పుడు, దానిలో ఒక గొప్ప పోలిక ఉన్నది… కాబట్టి, దానిని నేడు యజమానులు మరియు ఉద్యోగుల వ్యవహారములకు అనువర్తించిన యెడల, ఇదే వాస్తవమైయుంటుంది. యజమానులు తమ ఉద్యోగులతో మర్యాదగా వ్యవహరించవలసియున్నది, దేవుని స్వరూపమందు చేయబడిన ప్రజలుగా గౌరవించవలసియున్నది, మరియు యజమానుడు వారితో దుర్వ్యవహారం చేయుచున్నాడు కాబట్టి, ఆ ఉద్యోగులు ఏ విధముగానైనా సువార్తను నిర్లక్ష్యము చేయు విధముగా లేక తిరస్కరించు విధముగా వారు ఏమి చేయకుండా చూచుకోవాలి. అది ఒక ఆటంకముగా ఉండకుండా చూచుకోవాలి. అలాగే, ఉద్యోగులు కూడా. మీరు ఒకవేళ క్రీస్తు అనుచరులైయుంటే, మరియు మీరు ఎవరో ఒకరి కొరకు పని చేస్తుంటే, మీరు కష్టపడి, నైపుణ్యతతో, మీ పై అధికారులను గౌరవిస్తూ పని చేయాలి. ఎందుకంటే ఒకవేళ మీరు సోమరులైతే, మీరు అగౌరవపరచువారిగా ఉంటే, మీ సామర్థ్యము కొలది మీరు మీ బాధ్యతను నిర్వర్తించకపోతే, క్రీస్తు అనుచరునిగా మీరిచ్చు సాక్ష్యము మీద అదంతా ప్రభావము చూపుతుంది.
>
> — డా. డాన్ లఖీఖ్

ఒనేసిము కొరకు ఉత్తమమైనదానిని పౌలు ఆశించాడు మరియు అపొస్తలుని యొక్క ఆశ ఏవిధముగా తీర్చాలో ఫిలేమోనుకు తెలుసని మనం నిశ్చయత కలిగియుండగలము. అయితే ఒనేసిమును క్షమించి, తన యింటిలో ఒక గౌరవప్రదమైన దాసునిగా చూడుమని ఫిలేమోనును కోరాడా, లేదా ఒనేసిము యొక్క చట్టబద్ధమైన స్వేచ్ఛను కోరుతున్నాడా తెలుసుకొనుటను పౌలు యొక్క అస్పష్టమైన భాష మనకు కష్టతరము చేస్తుంది. మరియు, ఆ దినములలోని బలహీనమైన ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా, ఏ ఫలితము ఒనేసిముకు ఎక్కువ ప్రయోజనమును చేకూర్చియుండేదో మనము ఊహించుట కూడా కష్టమవుతుంది. ఏది ఏమైనప్పటికీ, పౌలు యొక్క విన్నపము ఒనేసిము ఒక మంచి జీవితము పొందుటకు రూపొందించబడింది అని స్పష్టం అవుతుంది, అందులో ఒకటి అతడు క్రైస్తవ గౌరవం మరియు మర్యాదను పొందుకున్నాడు మరియు ప్రేమను, కనికరము పొందుకున్నాడు.

## నమ్మకము (ఫిలేమోను 21)

చివరిగా, మధ్యవర్తిత్వములో పాలుపంచుకొనినవారి యొక్క బాధ్యతను వివరించిన తరువాత, ఫిలేమోనుకు తన రెండింతల విన్నపమును తెలియజేసిన తరువాత, 21వ వచనములో నమ్మకముతో కూడిన ఒక వ్యాఖ్యతో పౌలు ముగించాడు. ఇక్కడ, అపొస్తలుడు అడిగినట్లుగా ఫిలేమోను చేస్తాడను నమ్మకమును పౌలు వ్యక్తపరచాడు. ఫిలేమోను 21లో పౌలు విన్నపములోని ఈ ముగింపు మాటలను మనం చదువుతాము:

> నేను చెప్పినదానికంటె నీవు ఎక్కువగా చేతువని యెరిగి నా మాట విందువని నమ్మి నీకు వ్రాయుచున్నాను (ఫిలేమోను 21).

ఫిలేమోను తన విన్నపమును నెరవేర్చుతాడు అని నమ్ముటకు రెండు బలమైన కారణములను పౌలు ఇచ్చాడు. మొదటిగా, ఫిలేమోను పౌలును గౌరవించాడు మరియు ప్రేమించాడు, కాబట్టి అతనిని సంతోషపెట్టుటకు ప్రేరేపించబడియుంటాడు. మరియు రెండవదిగా, ఒనేసిము కూడా అప్పుడే చేరిన సంఘమును ఫిలేమోను ప్రేమించాడు.

ఫిలేమోను యొక్క ప్రతిస్పందనను లేఖనము నివేదించదు, లేదా ఒనేసిముకు ఏమి జరిగిందో కూడా తెలియపరచదు. ఫిలేమోను అతనిని విడిచిపెట్టాడు మరియు తుదకు అతడు ఎఫెసులో బిషప్ అయ్యి, క్రీ.శ. 95లో రోమాలో హతసాక్షి అయ్యాడు అని అనేక సంవత్సరములుగా ప్రజలు నమ్మారు. మరియు మొదటి శతాబ్దంలో తిమోతి తరువాత ఒనేసిము అను వ్యక్తి ఖచ్చితంగా బిషప్ అయ్యాడు. మరియు పౌలు తర్ఫీదు చేసిన ఒక క్రైస్తవుడు అట్టి ప్రాముఖ్యమైన స్థానమును పొందుకొనుట అంత ఆశ్చర్యమును కలిగించదు. కాబట్టి, ఈ సాధ్యతను మనము నిరాకరించలేము. కాని వాస్తవానికి, ఒనేసిము అను పేరు సామాన్యమైనదిగా ఉన్నది. కాబట్టి, ఎఫెసుకు చెందిన బిషప్ ఒనేసిము ఫిలేమోను పత్రికలో ఉన్న ఒనేసిము కాకపోవచ్చు. ఏది ఏమైనా,

ఫిలేమోను మీద పౌలుకు ఉన్న నమ్మకం ఒనేసిముకు మేలుకరమైన పనిని అతడు చేశాడు అని భావించుటకు మనలను ప్రేరేపించాలి. పౌలు ఫిలేమోనుకు వ్రాసిన పత్రిక మన వద్ద ఉన్నది అను వాస్తవము, ఫిలేమోను సరైన పని చేశాడని సూచిస్తుంది ఎందుకంటే పౌలు యొక్క విన్నపమును అతడు ఆమోదించియుండకపోతే ఆ విన్నప పత్రికను అతడు ధ్వంశం చేసియుండేవాడు.

### చివరి శుభవచనాలు (ఫిలేమోను 22-25)

ఇప్పటి వరకు మనము పౌలు యొక్క అభివందనమును, కృతజ్ఞతను, మరియు విన్నపమును చూశాము కాబట్టి, ఇప్పుడు ఈ పత్రిక యొక్క చివరి భాగమునకు మనము తిరగవలసియున్నది: ఫిలేమోను 22-25లో ఫిలేమోను మరియు అతని కుటుంబమునకు పౌలు ఇచ్చిన చివరి శుభవచనములు. ఈ భాగము 24లో వచనములో ప్రామాణికమైన శుభవచనమును కలిగియుంది, మరియు 25వ వచనములో స్పష్టంగా ప్రామాణిక ఆశీర్వాదమును కలిగియుంది. అయితే 22 మరియు 23 వచనములోని రెండు వివరణలు ప్రత్యేక దృష్టిపొందదగినవిగా ఉన్నాయి. మొదటిగా, 22వ వచనములో, త్వరగా చెరసాలలో నుండి విడుదల పొందుతానని అతడు కలిగియుండిన ఆశను పౌలు వ్యక్తపరచాడు, మరియు అతని కొరకు బస సిద్ధము చేయుమని అతడు ఫిలేమోనును అడిగాడు. సత్వర భవిష్యత్తులో అపొస్తలుని ముఖాముఖిగా చూడబోతున్నాడు కాబట్టి, అది పౌలు చేసిన విన్నపమును నెరవేర్చుటకు ఫిలేమోనును పురికొల్పిందని చెప్పుటలో అనుమానం లేదు. రెండవదిగా, ఈ పాఠములో మునుపు మనం చెప్పినట్లుగా, 23వ వచనములో పౌలు ఎపఫ్ర నుండి ప్రత్యేక వందనములను పంపాడు, ఒనేసిముతో ఫిలేమోను ఈ విషయమును పరిష్కరించడానికి ఎపఫ్ర ఒక సాక్షిగా పనిచేశాడు అని ఇది సూచిస్తుంది.

పౌలు ఫిలేమోనుకు వ్రాసిన పత్రిక యొక్క నేపథ్యమును, దాని ఆకృతి మరియు విషయ సూచికను మనము చూశాము. ఇప్పుడు ఒనేసిము పక్షమున పౌలు చేసిన మాదిరికరమైన మధ్యవర్తిత్వము యొక్క ఆధునిక అనువర్తనమును చర్చించుటకు సిద్ధముగా ఉన్నాము. ఈ పత్రికలోని బోధనలను నేటి మన జీవితములకు మనము ఎలా అనువర్తించవలసియున్నది?

## ఆధునిక అనువర్తనము

మనము ఇంతకు ముందు చూసినట్లు, పౌలు తన వేదాంతశాస్త్రమును తన వ్యక్తిగత జీవితమునకు, ఫిలేమోను మరియు ఒనేసిము జీవితములకు కూడా అనువర్తించాడు అని పౌలు ఫిలేమోనుకు వ్రాసిన పత్రిక కనుపరుస్తుంది. దీనికి భిన్నముగా, కొలస్సీ మరియు ఎఫెసీయులకు అతడు వ్రాసిన పత్రికలో అనేక సామాన్య సిద్ధాంతిక బోధనలు మరియు తన బోధనల యొక్క సామాన్య అనువర్తనములు ఉన్నాయి. ఈ



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు,మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ను thirdmill.org నందు సందర్శించండి.

పత్రికలు అనేక విధములుగా మనకు చాలా సహాయకరముగా ఉన్నాయి. అయితే అతడు ఫిలేమోనుకు వ్రాసిన పత్రిక, సాధారణమైన దానినుండి నిర్దిష్టతకు, ఊహాత్మకము నుండి వాస్తవికతకు, హెచ్చరిక నుండి ఆచరణకు మనలను నడిపిస్తుంది. ఈ కారణము చేత, ఒనేసిము మరియు ఫిలేమోను మధ్య పౌలు మధ్యవర్తిత్వము చేసిన మార్గములు అతని ఇతర పత్రికలలోని సామాన్య బోధనలను, ముఖ్యముగా అతడు కొలస్సీ మరియు ఎఫెసీయులకు వ్రాసిన పత్రికలలోని బోధనలను ప్రతిబింబించు విధానముల మీద ప్రత్యేకమైన దృష్టిపెడదాము.

పౌలు ఫిలేమోనుకు వ్రాసిన పత్రిక యొక్క ఆధునిక అనువర్తనమును మనం పరిశీలించుచుండగా, మనము మూడు విషయముల మీద దృష్టిపెడదాము: మొదటిగా, క్రైస్తవుల మధ్య జవాబుదారితనం యొక్క అవసరత; రెండవదిగా, మన సంబంధములలో దయ యొక్క విలువ; మరియు చివరిగా, దేవుని కుటుంబములో సమాధానపడుట యొక్క ప్రాముఖ్యత. క్రైస్తవుల మధ్య జవాబుదారితనం యొక్క అవసరతను మొదటిగా చూద్దాము.

## జవాబుదారితనం

మనము ఇంతకు ముందు ప్రస్తావించినట్లు, తాను ఫిలేమోనుకు వ్రాసిన పత్రికలో, ఒనేసిము కొరకు తాను చేసిన మధ్యవర్తిత్వమునకు సాక్షులుగా పౌలు అనేకమంది వ్యక్తులకు పిలుపునిచ్చాడు. వీరిలో అప్ఫియ, అర్ఖిప్పు, ఎపఫ్ర మరియు కొలస్సిలోని స్థానిక సంఘములోని సభ్యులు భాగమైయున్నారు. పౌలు ఈ విధంగా చేయుట వెనుక తన ఉద్దేశ్యమును స్పష్టం చేయనప్పటికీ, ఆసక్తితో గమనించు వారి కన్నులు ఫిలేమోను సరైన పని చేయునట్లు ప్రోత్సహిస్తాయి అని అతడు ఆశించాడు అనునది ఉత్తమమైన వివరణ అయ్యున్నది. ఈ పద్ధతి ఎఫెసీయులకు 5:11-21లో అతని బోధనకు అనుకూలంగా ఉంది. ఈ వాక్యభాగములోని పలు వచనములను మనం పరిశీలిద్దాము, ఎఫెసీయులకు 5:11-16 వచనములతో ఆరంభిద్దాము, అక్కడ పౌలు ఈ హెచ్చరికలను ఇచ్చాడు:

> నిష్ఫలమైన అంధకార క్రియలలో పాలి వారైయుండక వాటిని ఖండించుడి. ఏలయనగా అట్టి క్రియలు చేయువారు రహస్యమందు జరిగించు పనులను గూర్చి మాటలాడుటయైనను అవమానకరమై యున్నది. సమస్తమును ఖండింపబడి వెలుగుచేత ప్రత్యక్షపరచబడును; .... అజ్ఞానులవలె కాక, జ్ఞానులవలె నడుచుకొనునట్లు జాగ్రత్తగా చూచుకొనుడి (ఎఫెసీయులకు 5:11-16).

క్రైస్తవులు పాపములను — “నిష్ఫలమైన అంధకార క్రియలు” — వెలుగులోనికి తెచ్చుట ద్వారా వాటిని బట్టబయలు చేయాలని పౌలు బోధించాడు. మన పాపములు చీకటి ద్వారా దాయబడియున్నప్పుడు, మనము దానిలో కొనసాగు అవకాశము ఉంటుంది అనునది అతని వాదన. అయితే అవి బట్టబయలు



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు,మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ను thirdmill.org నందు సందర్శించండి.

అయినప్పుడు, వాటి నిజస్వరూపమును మనము చూసి, సిగ్గునొందుతాము. మనము చేయు పనిని ఇతరులు సరిగానే తిరస్కరిస్తారు అని తెలుసుకొనుట పాపమునకు విరోధముగా ఒక బలమైన పురికొల్పు అయ్యున్నది. కాబట్టి, మనము వెలుగులో నడుచుటకు జ్ఞానమునొందుతాము, అనగా, ప్రేమతో మన పాపమును బట్టబయలు చేసి, మనలను అవమానము నుండి కాపాడు ఇతర విశ్వాసులతో సన్నిహితమైన, బాహాటమైన సహవాసమును కలిగియుంటాము.

ఇప్పుడు, క్రైస్తవులు ఒకరి మీద ఒకరు ఒక కన్నేసి ఉంచాలని లేక ఒకరి పట్ల ఒకరు పోలీసుల వలె వ్యవహరించాలని పౌలు చెప్పుటలేదు అని కూడా మనము చేర్చాలి. బదులుగా, అతడు జవాబుదారితనమును గూర్చి చెప్తున్నాడు. నేడు కొన్ని సంస్కృతులు అవమానము మరియు ఆమోదింపబడకపోవుటను నీతిగల ప్రవర్తనకు పురికొల్పుగా అంగీకరించకపోయినప్పటికీ, వాస్తవమేమిటంటే, మనము చేయుచున్న పని ఇతరులకు తెలిసియున్నప్పుడు, మనము శోధనకు తక్కువగా లొంగుతాము. కాబట్టి, ఇతర విశ్వాసులతో సహవాసములో పారదర్శకత కలిగి జీవించుట ద్వారా మనము అనేక పాపములను నివారించవచ్చు.

ఒనేసిము మరియు ఫిలేమోను విషయములో, పౌలు వ్రాసిన పత్రికను గూర్చి ఇంకా ఎవరికీ తెలియని పక్షమున, మరియు పౌలు స్వయంగా దానిని గూర్చి ఆరా తీసుకోని పక్షమున, జవాబుదారుతనము ఉండేది కాదు. ఒనేసిముతో దురుసుగా వ్యవహరించుట ఫిలేమోనుకు సులభంగా ఉండేది. అయితే విషయమును కొంత వరకు బహిరంగము చేయుట ద్వారా, ఫిలేమోను కుటుంబము మరియు సంఘము ఒనేసిము పట్ల చూపు దుర్వ్యవహారమును అవమానకరమైనదిగా పరిగణించి, ఫిలేమోనును బాధ్యునిగా ఎంచునట్లు పౌలు జాగ్రతవహించాడు. ఇతరుల పట్ల తనకున్న ఈ జవాబుదారుతనము అతడు సరియైన పనిని చేయునట్లు అతనిని పురికొల్పుతుంది.

లేఖనమంతటిలో మనము ఇలాంటి మాదిరినే చూస్తాము. వారి పాపములు బట్టబయలు అవుతాయని, మరియు వారు అవమానమును మరియు అగౌరవమును అనుభవిస్తారు అని వారిని హెచ్చరించుట ద్వారా మరలా మరలా దేవుడు ప్రజలను తమ పాపమును విడిచిపెట్టమని కోరాడు. ఉదాహరణకు, హబక్కూకు 2:16లో, ప్రవక్త ద్వారా దేవుడు పలికిన ఈ మాటలను వినండి:

> ఘనతకు మారుగా అవమానముతో నిండియున్నావు... యెహోవా కుడిచేతిలోని పాత్ర నీకియ్యబడును, అవమానకరమైన వమనము నీ ఘనతమీదపడును. (హబక్కూకు 2:16)

ప్రజలు తమ పాపముల నుండి వెనుదిరగని యెడల వారి మీదికి శాపములు వస్తాయని దేవుడు హెచ్చరించాడు, మరియు ఆ శాపములలో "అవమానము" కూడా ఒకటైయున్నది. మరియు యెహెజ్కేలు

7:18లో, క్రింద ఇవ్వబడిన అవమానము అను బెదిరింపుతో దేవుడు ఇశ్రాయేలును పురికొల్పుటకు ప్రయత్నించాడు:

> వారు గోనెపట్టకట్టు కొందురు, వారికి ఘోరమైన భయము తగులును, అందరు సిగ్గుపడుదురు, అందరి తలలు బోడియగును (యెహెజ్కేలు 7:18).

జవాబుదారుతనము లేకుండా, ప్రతి యుగములోని క్రైస్తవులు రహస్య పాపములను పట్టుకొనియుండుట చాలా సులభమవుతుంది. కాబట్టి, బాహాటమైన ప్రేమగల సహవాసములో నివసించుట ద్వారా తోటి విశ్వాసులు ఒకరినొకరు బాధ్యులుగా ఎంచుకొనుట పాపము చేయకుండా తప్పించుకొనుటకు ఒక మార్గము అయ్యున్నది. అవును, ఆమోదము పొందకుండుట మరియు అవమానము మాత్రమే మనలను పాపము చేయకుండా భద్రపరచు క్రైస్తవ జవాబుదారుతనములోని రకములు కావు. దీనికి భిన్నముగా, తాను ఫిలేమోనుకు వ్రాసిన పత్రికలో పౌలు యొక్క ఉదాహరణ, ప్రోత్సాహకరమైన మాటలను పలుకుట ద్వారా కూడా క్రైస్తవులు ఒకరినొకరు జవాబుదారులుగా ఎంచుకోగలరు అని ఉద్ఘాటిస్తుంది. క్రైస్తవ సహవాసము యొక్క ఆనందము మనలను పాపము చేయకుండా కాపాడుతుంది. ఎఫెసీయులకు 5:19లోని పౌలు మాటలను వినండి:

> ఒకనినొకడు కీర్తనలతోను సంగీతములతోను ఆత్మసంబంధమైన పాటలతోను హెచ్చరించుము (ఎఫెసీయులకు 5:19).

మనము సరికాని పనిని చేయుటకు శోధింపబడినప్పుడు, ఇతర విశ్వాసులు పలుకు ప్రోత్సాహకరమైన మాటలు మనలను పాపము చేయకుండా భద్రపరచగలవు.

> విశ్వాసులముగా, మనము పంచుకోవలసియున్నది; మనము ఒకరి ఎదుట ఒకరు ఒప్పుకోవలసియున్నది. మనము ఒకరినొకరము నమ్మి, ఒకరి మీద ఒకరము ఆధారపడవలసియున్నది. జవాబుదారుతనము ఒక కీలకమైన భాగముగా ఉన్నది... నేనెవరో తెలియని ఒక చోట ఉన్నప్పుడు నేను ఎలా వ్యవహరిస్తాను? ఎందుకంటే నేను ఏమి చేస్తున్నానో దేవునికి తెలుసు. అయితే నాకు ఒక సన్నిహిత స్నేహితుడు ఉన్నాడు, నేను అతని ఎదుట నా పరిస్థితిని చెప్పుకోగలను, నా హృదయమును ధారపోయగలను, ఆదరణను పొందగలను, దయను పొందగలను, అంతేగాక ప్రోత్సాహమును కూడా పొందగలను, మరియు అతడు నాతో "వద్దు, అలా చేయకు," లేక "ఈ పరిస్థితిలో నుండి బయటపడుటకు నేను నీకు సహాయము చేస్తాను" అంటాడు. క్రొత్త నిబంధనలో "ఒకరినొకరు" అను మాటను మనము ఎన్నిసార్లు చూస్తాము? మరియు ఆ "ఒకరినొకరు" మరలా, మనము కలిగియుండవలసిన

సంబంధములతో ముడిపడియున్నది — ఒకరినొకరు. మరియు అట్టి జవాబుదారుతనము మనము బలవంతులుగా ఎదుగుటలో మనకు సహాయము చేస్తుంది, మన సంబంధములో మరియు మన నడవడిలో మనము ఎదుగునట్లు చేస్తుంది. పవిత్రపరచబడు ప్రక్రియలోని ఈ భాగము, మనము ఒకరితో నొకరము పంచుకోగలిగిన ప్రేమ అయ్యున్నది.

— డా. థడేయస్ జే. జేమ్స్. జూ.

చివరిగా, ఎఫెసీ. 5:21లో, పరస్పర సమర్పణ ద్వారా మనము ఒకరినొకరము జవాబుదారులముగా ఎంచుకోవాలని పౌలు సూచించాడు. పౌలు ఇలా వ్రాశాడు:

క్రీస్తునందలి భయముతో ఒకనికొకడు లోబడియుండుడి (ఎఫెసీయులకు 5:21).

సంఘము పరిశుద్ధమైన స్థలముగాను, దేవుని విధేయ ప్రజల యొక్క సహవాసముగాను ఉంది. మరియు దీని అర్థం ఏమనగా సంఘ సహవాసము దైవికమైనది మరియు న్యాయమైనదిగా ఉండాలి. కాబట్టి, మనము ఒకరితో నొకరము సహవాసములో జీవించుచుండగా, సత్క్రియలు చేయుటకు ఒకరినొకరు పురికొల్పుకొనుటకు, మరియు క్రీస్తు కొరకు జీవించుటకు మన సంఘ నాయకులు మనలను సిద్ధపరచు విధానముల మీద మనము ప్రత్యేకమైన ఆసక్తిని పెట్టవలసియున్నది. మరియు ఇతర జ్ఞానులైన మరియు దైవికమైన విశ్వాసుల సలహాను మనము వినవలసియున్నది. ఈ విధములుగా మనము ఒకరికి ఒకరము సమర్పించుకొనుట ద్వారా, పాపములో పడిపోవు అనేక సందర్భములను మనము నివారించగలగుతాము.

మనము ఇంతకు ముందే చూసినట్లు, తాను వ్రాసిన ఇతర పత్రికలలో కనిపించు జవాబుదారుతనము యొక్క నియమములను ఒనేసిముతో ఫిలేమోను యొక్క సంబంధమునకు పౌలు అనువర్తించాడు. మరియు తాను ఫిలేమోనుకు చేసిన విజ్ఞప్తి ద్వారా, క్రీస్తు శరీరము మనలను పాపములో పడకుండా ఏ విధముగా నివారిస్తుందో మరియు మనలను సత్క్రియలలోనికి ఏవిధముగా నడిపిస్తుందో మనము నేర్చుకుంటాము. పాపమును బట్టబయలుచేయుట ద్వారా, ప్రోత్సాహమును అందించుట ద్వారా, మరియు ఒకరికొకరము సమర్పించుకొనుట ద్వారా, "అజ్ఞానుల వలె కాక జ్ఞానుల వలె" నడుచుకొనుటలో మనము ఒకరికొకరము సహాయము చేయగలము.

సంఘములో జవాబుదారితనము అను నియమమును గూర్చి పౌలు ఫిలేమోనుకు వ్రాసిన పత్రిక యొక్క అనువర్తనమును ఇప్పటి వరకు మనం చూశాము, గనుక ఇప్పుడు అనువర్తనములోని రెండవ విషయమును చూద్దాము: ఇతర క్రైస్తవులతో మనకున్న సంబంధములో దయ యొక్క ప్రాముఖ్యత.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు,మరియు ఇతర నిధుల కొరకు థర్డ్మిలీనియం మినిస్ట్రీస్ను thirdmill.org నందు సందర్శించండి.

## దయ

క్రీస్తు తన భూలోక పరిచర్యలో కనుపరచిన లక్షణములన్నిటిలో, బహుశా ఆయన చూపిన దయ అత్యంత అద్భుతమైనదిగా ఉంది. అవును, పరిశుద్ధత మరియు గౌరవము పట్ల ఆయన ఆసక్తి చూపించాడు, మరియు నీతి మరియు నైతికత మీద ఆయన ఉద్ఘాటన ఉపేక్షించరానిది. దేవునికి విధేయత చూపుట పట్ల కూడా ఆయన ఎనలేని సమర్పణను కనుపరచాడు. అయితే అంతకంటే ఎక్కువగా జ్ఞాపకం ఉండేవి, ఆయన దయ, జాలి, ఆసక్తి, ఇతరుల పట్ల ప్రేమ, క్షమించు ఆతురత, ఇతరులు బాధపడకుండా ఉండు నిమిత్తము ఆయన బాధపడుట, మృతులను లేపుట, గుండెచెదరినవారిని ఆదరించుట, కుంటివారిని బాగుచేయుట, ఆకలిగొనిన వారికి ఆహారమిచ్చుట, నశించువారిని, బాధపడువారిని, భయపడువారిని కాయుట — ఆయనను ద్వేషించువారి పక్షమున సిలువలో మరణించుటను — గూర్చిన సన్నివేశములతో సువార్తలు నిండియున్నాయి. క్రీస్తు దయ మన హృదయములను చాలా లోతుగా తాకుతుంది. ఇంచుమించు ఇదే విధముగా, ఫిలేమోనుకు తాను వ్రాసిన పత్రికలో పౌలు దయను మాదిరిగా కనుపరచాడు.

పౌలు ఫిలేమోనుకు వ్రాసిన పత్రికలో రెండు రకముల దయను మనం చూద్దాము, కనికరము మరియు దాతృత్వముతో ఆరంభిద్దాము అటుతరువాత విజ్ఞాపన కార్యములను చూద్దాము. క్రైస్తవ దయ యొక్క వ్యక్తీకరణగా కనికరమును చూస్తూ ఆరంభిద్దాము.

### కనికరము

కనికరము చూపమని మరియు సహాయము చేయమని పౌలు విశ్వాసులందరికి బోధించాడు. ఫిలేమోను సంఘమునకు చేసిన పరిచర్యను కొనియాడినప్పుడు, మరియు ఫిలేమోనుకు తాను చేసిన విజ్ఞప్తికి ఆధారముగా ఈ గుణములను జ్ఞాపకము చేసుకొనినప్పుడు దీనిని మనము చూస్తాము. ఫిలేమోను 7-9లో పౌలు మాటలను వినండి:

> సహోదరుడా, పరిశుద్ధుల హృదయములు నీ మూలముగా విశ్రాంతి పొందినందున నీ ప్రేమనుబట్టి నాకు విశేషమైన ఆనందమును ఆదరణయు కలిగెను... వృద్ధుడను ఇప్పుడు క్రీస్తుయేసు ఖైదీనైయున్న పౌలను నేను ప్రేమనుబట్టి వేడుకొనుచున్నాను (ఫిలేమోను 7-9).

ఫిలేమోను “పరిశుద్ధుల హృదయములకు విశ్రాంతి కలిగించిన” విధానమును బట్టి, అనగా ఇతర విశ్వాసుల యెడల అతడు కనుపరచిన కనికరమును బట్టి పౌలు ప్రోత్సహించబడ్డాడు. మరియు అతడు ఒక వృద్ధుడు మరియు ఖైదీ కాబట్టి, జాలికి మరియు సహాయమునకు అర్హుడు కాబట్టి తనకు కూడా అలాంటి కనికరమునే చూపమని పౌలు విన్నవించుకున్నాడు. కొలస్సయులకు 3:11-12లో అతడు ఇలా వ్రాశాడు:



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు,మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ను thirdmill.org నందు సందర్శించండి.

> క్రీస్తే సర్వమును అందరిలో ఉన్నవాడునై యున్నాడు కాగా, దేవునిచేత ఏర్పరచబడినవారును పరిశుద్ధులును ప్రియులునైనవారికి తగినట్లు, మీరు జాలిగల మనస్సును, దయాళుత్వమును ... ధరించుకొనుడి (కొలస్సయులకు 3:11-12).

ఇతర విశ్వాసులు క్రీస్తుతో ఏకమై ఉన్నారు గనుక, మనము ప్రభువుతో వ్యవహరించు విధముగా, మరియు మనతో ప్రభువు వ్యవహరించిన విధముగా మనము వారితో వ్యవహరించాలి. వారి అవసరతలను తీర్చుటకు మనము ప్రయత్నించుచుండగా చాలా జాగ్రత్తవహించాలి. ఇవి మరియు అనేక ఇతర మార్గములలో, కనికరము మరియు దాతృత్వము అనునవి క్రైస్తవ జీవనానికి ముఖ్యమైన అంశములుగా ఉన్నాయి అని పౌలు కనుపరచాడు. కాబట్టి, పౌలు మరియు ఫిలేమోను వలెనె, ఆధునిక క్రైస్తవులు తమ తోటి విశ్వాసుల పట్ల జాలి మరియు ప్రేమతో నింపబడియుండాలి. మనకు శక్తి ఉన్న కొలది ఇతరుల అవసరతలకు మనము స్పందించాలి.

> పౌలు ఫిలేమోనుకు వ్రాసిన పత్రిక మనము ఇతరులతో కనికరము మరియు దయతో ఎలా వ్యవహరించాలి అనుటకు గొప్ప మాదిరిగా ఉన్నది. మరియు దీనికి కారణము ఏమనగా, దేవుని ప్రజలముగా, మనము దేవుని ప్రేమను ప్రతిబింబించాలి మరియు దేవుని ప్రేమకు పరికరములుగా ఉండాలి. అనగా దేవుడు మనతో వ్యవహరించిన విధముగా మనము ఇతరులతో వ్యవహరించుట అయ్యున్నది. కాబట్టి, పౌలు ఫిలేమోనుతో వ్యవహరించిన విధముగానే పారిపోయిన బానిసయైన ఒనేసిముతో వ్యవహరించమని పౌలు ఫిలేమోనుకు విజ్ఞప్తి చేసినప్పుడు, అతడు అదే విధానమును కోరుచున్నాడు అని మీరు చూడవచ్చు. దేవుడు పౌలుతో వ్యవహరించిన అదే విధానములో మరియు ఫిలేమోనుతో పౌలు వ్యవహరించిన అదే విధానములో, ఇప్పుడు ఒనేసిముతో వ్యవహరించమని పౌలు ఫిలేమోనుకు పిలుపునిచ్చుచున్నాడు... కాబట్టి, దేవుడు మనతో వ్యవహరించు విధానము మనము ఒకరితో ఒకరము వ్యవహరించవలసిన మౌలిక విధానమైయున్నది.
>
> — రెవ. మైఖేల్ గ్లోడో

దయను చూపుటతో పాటుగా, తాను ఫిలేమోనుకు వ్రాసిన పత్రికలో పౌలు ప్రోత్సహించిన రెండవ రకమైన దయ విజ్ఞాపన అయ్యున్నది. మనము ఒకరి కొరకు ఒకరము మధ్యవర్తులమైయుండాలి.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు,మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ను thirdmill.org నందు సందర్శించండి.

## విజ్ఞాపన

విజ్ఞాపన అనేక రూపములను కలిగియున్నది. కొన్నిసార్లు, అది మరొక వ్యక్తికి అనుకూలంగా పరిస్థితులను మార్చు — ఎక్కువ వ్యక్తిగత నష్టము లేకుండా — ఒక సాధారణమైన అభిప్రాయమును వ్యక్తపరచుట కావచ్చు. అయితే మరికొన్నిసార్లు, ఇతరుల కొరకు విజ్ఞాపన చేయుట అంటే దోషియైన మరొక వ్యక్తిని కాపాడుట కొరకు ఒకని జీవితమునే ఇచ్చునంత తీవ్రమైనది కూడా కావచ్చు. ఈ రకమైన విజ్ఞాపనను గూర్చిన అత్యంత స్పష్టమైన ఉదాహరణ పాపులకు రక్షణను అనుగ్రహించుటకు క్రీస్తు తన్నుతాను అప్పగించుకొనుట అయ్యున్నది. ఈ రెండు తీవ్రతలకు మధ్య, అనేక రకమైన విజ్ఞాపనలు ఉన్నాయి. ఫిలేమోను 17-19లో ఒనేసిము పక్షమున పౌలు ఫిలేమోనుతో మాట్లాడిన మాటలను వినండి:

> నన్ను చేర్చు కొన్నట్టు అతనిని చేర్చుకొనుము. అతడు నీకు ఏ నష్టమైనను కలుగజేసిన యెడలను, నీకు ఏమైన ఋణమున్న యెడలను, అది నా లెక్కలో చేర్చుము... అది నేనే తీర్తును (ఫిలేమోను 17-19).

పౌలు చూపిన మాదిరి మనము ఇతర విశ్వాసుల కొరకు ఈ విధముగానే విజ్ఞాపన చేయాలని మనకు పిలుపునిస్తుంది. కొన్నిసార్లు మనము సులభమైన మార్గములలో విజ్ఞాపన చేయుటకు పిలువబడతాము. మరికొన్నిసార్లు, ఇతరుల యెడల మనకున్న కనికరము మరింత విజ్ఞాపన చేయుటకు మనకు పిలుపునిస్తుంది. మరియు కొన్ని సందర్భములలో, కనికరము ఇతరుల మేలు కొరకు లేదా రక్షణ కొరకు మన జీవితములను అర్పించుట ద్వారా విజ్ఞాపన చేయునట్లు మనలను పురికొల్పుతుంది. ఎఫెసీయులకు 5:1-2లో పౌలు ఈ విధంగా వ్రాశాడు:

> కావున ... దేవుని పోలి నడుచుకొనుడి. క్రీస్తు మిమ్మును ప్రేమించి, పరిమళ వాసనగా ఉండుటకు మనకొరకు తన్నుతాను దేవునికి అర్పణముగాను బలిగాను అప్పగించుకొనెను; ఆలాగుననే మీరును ప్రేమగలిగి నడుచుకొనుడి (ఎఫెసీయులకు 5:1-2)

ఫిలేమోను పత్రికలోని పౌలు బోధన సంఘములో జవాబుదారుతనముకు మరియు క్రైస్తవ దయకు ఎలా అనువర్తించబడుతుందో కొన్ని మార్గములను మనం చూశాము, గనుక మన యొక్క చివరి అంశమును చూచుటకు సిద్ధముగా ఉన్నాము: ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా విశ్వాసులు ఒకరితో ఒకరు సమాధానపడుట.

## సమాధానపడుట

సమాధానపడుటను గూర్చి మనం మాట్లాడునప్పుడు, మునుపులేని ఐక్యతను మరియు ప్రేమను కలిగించుటను గూర్చి మాట్లాడుట లేదని స్పష్టం చెయ్యాలి. బదులుగా, భేదము ఉన్న చోట ఐక్యతను మరియు ప్రేమను కలిగించుటను గూర్చి మాట్లాడుతున్నాము. సమాధానపడుట క్షమాపణ మరియు దయ మీద ఆధారపడుతుంది, మరియు సహనము మరియు దీర్ఘశాంతము ద్వారా కొనసాగించబడుతుంది. మన మధ్య విభేదముకు మూలము ఉందని అది ఊహిస్తుంది, కాని ఉత్తమమైనదానిని, అనగా, పరస్పర శాంతి, పరస్పర ప్రేమ, పరస్పర పరిచర్యను కొనసాగించుటకు విభేదమును ప్రక్కనపెడతాము.

కొలస్సయులకు మరియు ఎఫెసీయులకు అతడు వ్రాసిన పత్రికలలో, వ్యక్తిగత స్థాయిలోను మరియు సమూహిక, నైతిక స్థాయిలోను విశ్వాసుల మధ్య సమాధానమును గూర్చి పౌలు పదే పదే మాట్లాడాడు. మరియు ఈ సమాధానము సువార్తలో ముఖ్యమైన విషయంగా ఉందని అతడు వివరించాడు. ఒనేసిము మరియు ఫిలేమోనుకు తమ సంబంధమును పునరుద్ధరించుకొనవలసిన బాధ్యత ఉన్నదని, మరియు పగతీర్చుకోకుండా ఒకరినొకరు క్రీస్తు సహోదరులుగా అంగీకరించాలని పౌలు ఉద్ఘాటించాడు.

ఒనేసిము, తాను చేసిన పాపముకు పశ్చాత్తాపం పొందవలసి ఉండెను, పౌలు పరిచర్యలో క్రైస్తవ్యములోకి మారుమనస్సు పొందుటవలన అతడు దానిని చేశాడు. మరియు ఫిలేమోను దాసుడుగా, ఫిలేమోను ఇచ్చు తీర్పుకు అతడు తన్నుతాను అప్పగించుకోవాలి. అయితే ఫిలేమోను ఒనేసిమును ప్రేమించాల్సిన బాధ్యత, కనికరము చూపించాల్సిన బాధ్యత, పాపములను క్షమించాల్సిన బాధ్యత కలిగియున్నాడు మరియు అతనిని క్రీస్తులో సహోదరునిగా హత్తుకోవలసి ఉన్నాడు. అదేవిధంగా, ఆధునిక విశ్వాసులు మారుమనస్సుపొందుటకు, ఒకరినొకరు క్షమించుకొనుటకు, మరియు సరైన సంబంధములను పునరుద్ధరించుకొనుటకు వేగిరపడి ఉండాలి.

> ఇక్కడ ఒకరి నుండి ఒకరికి దూరమైన ఫిలేమోను మరియు ఒనేసిము ఉన్నారు, మరియు పౌలు ఏమి చేస్తున్నాడు అంటే, తాను అపాయమును ఎదుర్కొని, త్యాగపూరితముగా, దూరమైన ఈ ఇరువురిని కలుపుటకు ప్రయత్నించుచున్నాడు. మరియు పౌలు మాదిరిని చూపుతున్నాడు — మరియు అతడు ఉపయోగించు కొన్ని గ్రీకు పదములలో కూడా మీరు దీనిని చూడవచ్చు — యేసు క్రీస్తునందు పాపులు దేవునితో సమాధానపడుటను గూర్చి అతడు మాదిరి చూపుతున్నాడు, మరియు దేవునితో సమాధానపడిన మనము సంఘములో సమాధానపరచువారిగా ఉండాలని అతడు అనుచున్నాడు, అనగా ఒకవేళ భేదములు మరియు విభజనలు ఉన్న యెడల, మనకు నష్టము కలిగినప్పటికీ, క్రీస్తు శరీరమందు సమాధానపడుట కొరకు ప్రయత్నము చేయాలి. మనలను మనము రక్షించుకొనుట లేదు, మన రక్షణ కొరకు



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు,మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ను thirdmill.org నందు సందర్శించండి.

> మనము కృషి చేయుట లేదు, కాని దేవుడు మన కొరకు మొదట చేసినదానిని మానవ స్థాయిలో వ్యక్తపరచుచున్నాము.
>
> — డా. గై వాటర్స్

పౌలు దినములలో, సంఘములోని పలు జాతుల మధ్య, ముఖ్యముగా యూదులు మరియు అన్యుల మధ్య, లోతైన ఉద్రిక్తతలు, కోపములు మరియు వివాదములు ఉండేవి. అయినప్పటికీ, అట్టి సమస్యలకు ఆధారమును క్రీస్తు తుడిచివేశాడు అని పౌలు ఉద్ఘాటించాడు. క్రీస్తునందు, సంఘములో ప్రతి విధమైన జాతి మరియు తెగల వైరము ఆమోదయోగ్యము కానిది, కాబట్టి పాపము అయ్యున్నది. ఎఫెసీ. 2:14-16ను వినండి, అక్కడ పౌలు ఇలా వ్రాస్తున్నాడు:

> ఆయన మన సమాధానమైయుండి మీకును మాకును ఉండిన ద్వేషమును...మధ్యగోడను పడగొట్టి, మన ఉభయులను ఏకముచేసెను... ఇట్లు సంధిచేయుచు, ఈ యిద్దరిని తనయందు ఒక్క నూతన పురుషునిగా సృష్టించి, తన సిలువవలన ఆ ద్వేషమును సంహరించి, దాని ద్వారా వీరిద్దరిని ఏకశరీరముగా చేసి, దేవునితో సమాధానపరచవలెనని యీలాగు చేసెను గనుక ఆయనయే మనకు సమాధానకారకుడై యున్నాడు (ఎఫెసీయులకు 2:14-16).

ఇక్కడ మనము చూచుచున్నట్లు, క్రీస్తునందు యూదులైన మరియు అన్యులైన విశ్వాసుల మధ్య సమాధానము క్రీస్తుతో మన ఐక్యతలో ఒక ప్రాముఖ్యమైన కోణమైయున్నది. కాబట్టి, దేవునితో మన సమాధానములో అది ఒక ప్రాముఖ్యమైన కోణమైయున్నది. నేడు కూడా విశ్వాసుల మధ్య జాతి మరియు తెగలలో పగలు మరియు వివాదములు, మరియు ప్రతి ఇతర సంఘర్షణల విషయములో ఇదే వాస్తవమైయున్నది. మనము క్రీస్తుతో ఐక్యపరచబడియున్నాము గనుక, మనందరమూ క్షమించబడ్డాము మరియు ఆశీర్వదించబడ్డాము. కాబట్టి, ఏ విశ్వాసితోనైన సమాధానపరచబడుటను మనము నిరాకరించకూడదు. మన ప్రభువు మన మధ్య విభేదాలకు కారణమైన ప్రతి ఆధారమును తొలగించాడు తద్వారా మనము మన విభేదములను పాపముగా గుర్తించి, క్రీస్తు శరీరములో ఐక్యత, ప్రేమ మరియు సామరస్యం కొరకు ప్రయత్నించాలి. ఎఫెసీయులకు 4:32లోని పౌలు మాటలను వినండి:

> ఒకని యెడల ఒకడు దయగలిగి కరుణాహృదయులై క్రీస్తునందు దేవుడు మిమ్మును క్షమించిన ప్రకారము మీరును ఒకరినొకరు క్షమించుడి (ఎఫెసీయులకు 4:32).

కొలస్సయులకు 3:13-15లో అతని బోధను గమనించండి:



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు,మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ను thirdmill.org నందు సందర్శించండి.

> ఎవడైనను తనకు హానిచేసెనని యొకడనుకొనిన యెడల ఒకని నొకడు సహించుచు ఒకని నొకడు క్షమించుడి, ప్రభువు మిమ్మును క్షమించినలాగున మీరును క్షమించుడి. వీటన్నిటిపైన పరిపూర్ణతకు అనుబంధమైన ప్రేమను ధరించుకొనుడి. క్రీస్తు అనుగ్రహించు సమాధానము మీ హృదయములలో ఏలుచుండ నియ్యుడి; ఇందుకొరకే మీరొక్క శరీరముగా పిలువబడితిరి (కొలస్సయులకు 3:13-15).

మనము మన యొక్క పక్షపాతమును మరియు కోపమును విడిచిపెట్టి, ఒకరినొకరు ప్రేమించుకొనుటకు, క్రీస్తు కన్నులతో క్రైస్తవుని చూచుటకు, మరియు కలసి సమాధానమును ఆనందించుటకు పిలువబడితిమి. పౌలు ఫిలేమోనును మరియు ఒనేసిమును ప్రోత్సహించిన విధముగానే, ఆధునిక సంఘములో విశ్వాసుల మధ్య సమాధానము ఒక ఉన్నతమైన ప్రాధాన్యతగా ఉండాలి.

## ముగింపు

ఈ పాఠములో, కొలస్సీ పట్టణముకు చెందిన తన స్నేహితుడైన ఫిలేమోనుకు పౌలు వ్రాసిన పత్రికను మనము లోతుగా పరిశీలించాము. ఈ పత్రిక యొక్క నేపథ్యమును మనము విశదీకరించాము. పత్రిక యొక్క ఆకృతి మరియు విషయ సూచికను అధ్యయనం చేశాము. పౌలు ఫిలేమోనుకు వ్రాసిన పత్రిక నుండి నేడు మన జీవితములకు మనము అనువర్తించుకోవలసిన అనేక కీలకమైన ఆధునిక అనువర్తనములను మనము చూశాము.

ఫిలేమోనుకు వ్రాసిన పత్రిక చాలా చిన్నది కాని అది క్రొత్త నిబంధనలో ఒక అద్భుతమైన భాగముగా ఉంది. అపొస్తలుడైన పౌలు అత్యంత సన్నిహితమైన రీతిలో ఇతర విశ్వాసులతో కలిగియున్న సంబంధమును గూర్చి ఇది ఒక విశేషమైన మెళకువను అందిస్తుంది. మరియు అతడు తన బోధనలను తన వ్యక్తిగత జీవితమునకు మరియు ఇతరుల జీవితాలకు అనువర్తించిన విధానమును కూడా ఇది చూపుతుంది. అనగా, సంఘములోని ప్రతి విశ్వాసి యొక్క విలువను గూర్చి, ఆ విలువ మన జీవితములను ప్రభావితము చేయవలసిన విధానమును గూర్చి ఈ పత్రిక మనకు ఎన్నో విషయములను నేర్పుతుంది. తాను ఫిలేమోనుకు వ్రాసిన పత్రికలో, తాను బోధించిన నియమాలకు పౌలు మాదిరిని చూపాడు. మరియు ఈ నియమములను మనము మన హృదయములో చేర్చుకొనుచుండగా, క్రీస్తు మహిమ కొరకు సంఘమును కట్టుచు, ఒకరినొకరము సేవించుకొనుచు క్రైస్తవ బోధనలను మనము అనువర్తించవచ్చు.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు,మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ను thirdmill.org నందు సందర్శించండి.